వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 17, మే 2025 | 16 పేజీలు

# సరస్వతి పుష్కరాలు అద్భుతం

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



కాళేశ్వరం, మే 16, ప్రభాతవార్త : సరస్వతి పుష్కరాలుఅద్భుతం అనిర్వచనీయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శుక్రవారం కాళేశ్వరంలో కుటుంబ సమేతంగా సరస్వతి తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం సరస్వతి పుష్కర స్నానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుష్కరాలు నిర్వహణ అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.కాలేశ్వరంలో సరస్వతీ పుష్కర ఏర్పాట్లు అద్భుతంగా, అనిర్వచనీయంగా ఉన్నాయన్నారు.

2 లో..

## ప్రజలు పర్యావరణహిత ఉత్పత్తులను వాడాలి..

### రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా



2లో...


















# సరస్వతి పుష్కరాలు అద్భుతం అనిర్వచనీయం..

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**కాళేశ్వరం, మే 16, ప్రభాతవార్త :** సరస్వతి పుష్కరాలుఅద్భుతం అనిర్వచనీయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శుక్రవారం కాళేశ్వరంలో కుటుంబ సమేతంగా సరస్వతి తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సరస్వతి పుష్కర స్నానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుష్కరాలు నిర్వహణ అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.కాళేశ్వరంలో సరస్వతీ పుష్కర ఏర్పాట్లు అద్భుతంగా, అనిర్వచనీయంగా ఉన్నాయన్నారు. పుష్కర స్నానంతో సకల సౌకర్యాలు, సౌభాగ్యాలు కలుగుతాయని ఏవైనా పొరపాట్లు, తప్పులు జరిగి ఉంటే పుష్కర స్నానంతో అవి పరిసమాప్తం అవుతాయని అన్నారు. కుటుంబంతో కలిసి సరస్వతి పుష్కర స్నానం ఆచరించడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని డిప్యూటీ సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు.12 రోజుల పాటు జరగనున్న పుష్కరాలకు ఏర్పాట్లు అద్భుతంగా చేశారని, వేలాదిగా భక్తులు తరలి వస్తున్నారని రానున్న 10 రోజులు చాలా కీలకమని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో ఎక్కడా చిన్న లోపం రాకుండా భక్తులం దరికీ సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారని అన్నారు. లక్షలాది మంది భక్తులు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు. భక్తులు సౌకర్యాలు కల్పన కు ఏర్పాటు చేసిన టెంట్ సిటీ అద్భుతంగా ఉందని అభినందించారు. భద్రత, పారిశుద్ధం, స్నానాల ఘాట్ల వద్ద



ఏర్పాట్లను అధికారులు నిబద్ధత, నిష్ఠతో ఏర్పాటు చేశారని వివరించారు. పుష్కర స్నానాలకు ప్రతిరోజు ఒక పీఠాధిపతి వచ్చి స్నానం ఆచరించి ముక్తేశ్వర దర్శనం చేసుకుని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఇదొక గొప్ప సందర్భమని అన్నారు. డిప్యూటీ సీఎం వెంట మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం, భూపాలపల్లి మక్కన్ సింగ్, గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

*గూడూరు, మే 16, ప్రభాతవార్త*

మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ శుక్రవారం పరామర్శించారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో వారం రోజుల క్రితం మృతి చెందిన బానోతు హచ్యా ఇంటికి వెళ్లిన శంకర్‌నాయక్ మృతుడి భార్యా పిల్లలను పరామర్శించారు. అదేవిధంగా మండలంలోని ఏపూరు గ్రామంలో సురినేని వెంకటాద్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కూడా శంకర్‌నాయక్ పరామర్శించారు. ఆయన వెంట స్థానిక బిఆర్ఎస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# ప్రజలు పర్యావరణహిత ఉత్పత్తులను వాడాలి..

## సరస్వతి పుష్కరాలలో మై నేషన్ ఫ్రిజన్స్ స్టాల్ ప్రారంభించిన సౌమ్య మిశ్రా

కాళేశ్వరం, మే 16, ప్రభాతవార్త : పుష్కర స్నానంతో పునీతులు అవుతున్న భక్తులకు జైళ్ల శాఖ సరికొత్త ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకొచ్చింది. జైలు జీవితంగడుపుతున్న ఖైదీల చేతుల్లో తయారైన వివిధ రకాల వస్త్రాలు, అగర్ బత్తులను ఈ స్టాల్ లో విక్రయించనున్నారు. శుక్రవారం జైళ్ల శాఖ డీజీసౌమ్య మిశ్రా ఈ మేరకు ఈ స్టాల్ ను ప్రారంభించగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జైళ్ల శాఖ వరంగల్ డీఐజీ సంపత్, వరంగల్ సెంట్రల్ జైల్‌సూపరింటిండెంట్ టి కళాసాగర్ లు పాల్గొన్నారు.ఈ విక్రయశాలలో పర్యావరణ రహిత ఉత్పత్తులను మాత్రమే విక్రయిస్తున్నామని జైల్స్ డీజీ తెలిపారు.. "మై నేషన్" వేస్ట్ టు వెల్త్ కార్యక్రమాల ద్వారా సంస్కరణ, పర్యావరణ, నైపుణ్యాభివృద్ధిని పెంపొందించేందుకు తెలంగాణ జైళ్ల శాఖ ప్రత్యేక చొరవతీసుకుంటోందని సౌమ్య మిశ్రా వివరించారు. ఇలాంటి వినూత్న కార్యక్రమాలతో జైలు జీవితం అనుభవిస్తున్న ఖైదీలలో కూడా సానుకూదృక్పథం తీసుకరావడంలో సఫలం అవుతున్నామని వెల్లడించారు. ఈ స్టాల్ లో అమ్ముతున్నామని వెల్లడించారు. ఈ స్టాల్ లో విక్రయించే అగర్ బత్తులకు ఒ ప్రత్యేకత ఉందని, వేములవాడ



శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో పూజించిన పూలను సేకరించి వేస్ట్ టు వెల్త్ అనే కార్యక్రమంలో భాగంగా తయారు చేయిస్తున్నామని తెలిపారు. చేతితో తయారు చేసిన సబ్బులు, నేత వస్త్రాలు, దుర్రీలు వంటి ఉత్పత్తులపై ఖైదీలకు అందిస్తున్న స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా తయారు చేయిస్తున్నామని సౌమ్య మిశ్రా వివరించారు.

# ఆదివాసీ చట్టాలపై చైతన్య యాత్ర

*గూడూరు, మే 16, ప్రభాతవార్త*

రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు పరిరక్షణ, ఆదివాసీ చట్టాల అమలు అంశాలపై తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఈనెల 20 నుండి మహబూబాబాద్ జిల్లాలోని ఆదివాసీ ప్రాంతాల్లో చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య వెల్లడించారు. గూడూరులో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది రోజుల పాటు నిర్వహించే ఈ చైతన్య యాత్ర గూడూరు, కొత్తగూడ, గంగారం, బయ్యారం, మహబూబాబాద్ మండలాల్లో కొనసాగుతుందన్నారు. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు ద్వారా ఆదివాసీలకు సంక్రమించిన హక్కుల గురించి అవగాహన కలిగించే లక్ష్యంతోనే ఈ చైతన్యయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్, ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకుడు మైపతి అరుణ్‌కుమార్‌లు ఈ చైతన్యయాత్రను అనుసరిస్తారని, ఆదివాసీలు ఈ యాత్రను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సునీల్, రమేష్, మల్లేష్, శ్రీను, సురేష్, రాజేష్ పాల్గొన్నారు.

# చెక్‌పోస్టును సందర్శించిన డిఎస్పీ

*గూడూరు, మే 16, ప్రభాతవార్త*

మండలంలోని భూపతిపేట వద్ద జాతీయ రహదారిపై గూడూరు పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు శుక్రవారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టు వద్ద అనుసరించాల్సిన విధివిధానాల గురించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో గూడూరు సిఐ సూర్యప్రకాష్‌తో పాటు ఎస్ఐలు గిరిధర్‌రెడ్డి, కోటేశ్వర్‌రావు, కుశకుమార్, రవికుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనుబంధ కళాశాలలు న్యాక్‌కు సిద్ధం కావాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 16 ప్రభాతవార్త :*

"నూతన గ్రేడింగ్ సిస్టంకు అనుగుణంగా అనుబంధ కళాశాలలు న్యాక్‌కు సిద్ధం కావాలి" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు, కాకతీయ విశ్వవిద్యాలయ ఇంటర్నల్ క్వాలిటీ అస్సు రేన్స్ సెల్ సంచాలకులు ఆచార్య జి.షమిత అధ్యక్షతన (సీఆర్ఐఎస్‌పీ) స్వచ్ఛంద సంస్థ వారి (సిహెచ్ఇక్యూయుఇ)లో భాగంగా కాకతీయ యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీలతో లు అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంలో భాగంగా ఆ సంస్థ ప్రతినిధులు, శీతిడి అధికారులు, అవగాహనా కుదుర్చుకున్న 22 కళాశాలల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. అనుబంధ కళాశాలల్లో ఉన్నత విద్య నాణ్యత పెంపుదలలో విశ్వవిద్యాలయాలు ప్రధాన భూమిక వహిస్తాయి అన్నారు. మారుతున్నా సూచనలకు అనుగుణంగా కళాశాలలు డేటా బేస్ తో సిద్ధంగా ఉండాలి అన్నారు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ అవగాహన ఒప్పందంలో భాగంగా ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో నూతన



విషయాల తో పాటు న్యాక్ అక్రెడిషన్ వస్తున్నా మార్పుల పై పూర్తి స్థాయి అవగాహన్ ఉండాలి అన్నారు, విశ్వవిద్యాలయ ఇంటర్నల్ క్వాలిటీ అస్సూరేన్సు సెల్ సంచాలకులు ఆచార్య జి షమిత మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం లో భాగంగా అనుబంధ డిగ్రీ కాలేజీ విద్యార్థుల లో నైపుణ్యపెంపు, ఉద్యోగ సమర్థత పెంచడం తో పాటు కళాశాల లో క్వాలిటీ ఇంప్రూవ్ చేయడం, కళాశాలలు న్యాక్ అక్రెడిటేషన్‌లో పాల్గొనేటట్లుగా తయారు చేయడం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ సి.డి.సి ఆచార్య పి.వరలక్ష్మీ అకాడమిక్ మెంటార్ లు డాక్టర్ ఎ.వి.రావు, డాక్టర్ అచ్యుతా దేవి, సీఆర్ఐఎస్‌పీ స్టేట్ లీడ్ డాక్టర్ కే.రమ, ఆచార్య లక్ష్మీపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను పరిశీలించిన వీసి ఆచార్య ప్రతాప్‌రెడ్డి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 16 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ సెమిస్టర్ పరీక్షల నిర్వహణ తీరుతెన్నులను గమనించటానికి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి నగరంలోని పలుపరీక్షా కేంద్రాలను సందర్శించారు, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ ఎం.తిరుమలదేవి, డాక్టర్ పి.వెంకటయ్య వైస్ ఛాన్సలర్ వెంట ఉన్నారు.

# కేయూలో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 16 ప్రభాతవార్త :*

కేయూలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కేయూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు ప్రొ.ఈసం నారాయణ, డా.పుల్లా శ్రీనివాస్ డిమాండ్‌చేశారు. ఈ మేరకు శుకవారం కేయూ పరిపాలన భవనంలో వీసీ ప్రొ. కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొ.వి. రామచంద్రంలను కలిసి పలు డిమాండ్లతోకూడిన వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఈసం నారాయణ, పుల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ వర్సిటీలో ఎస్సీ కేటగిరైజేషన్ చేపట్టాలని, డీఆర్, ఏఆర్, సూపరింటెండెంట్, సీనియర్ జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీచేయాలన్నారు. 2010, 2023 పీఆర్‌సీలను వర్సిటీ బోధన బోధనేతర సిబ్బందికి అమలుచేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏ అడ్వాన్ సాలరీ, బేసిక్‌పే అదనపు డ్యూటీ అలవెన్స్ చెల్లించాలన్నారు. వర్సిటీలో బ్యాక్‌లాగ్ పోస్టులపై కమిటీ ఏర్పాటు చేయాలని, సస్పెన్షన్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు మళ్లీ ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. వర్సిటీ ఎలక్ట్రిసిటీ సూపర్‌వైజర్ ఇన్‌చార్జి పోస్టును భర్తీచేయాలని కోరారు. కార్యక్రమంలో నమిండ్ల కిరణ్‌కుమార్, వై.రవికుమార్, దయాకర్; బొక్క మొగిలి, పి.భాస్కర్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## . హన్మకొండ జిల్లా పరిధిలో ఉచిత పాఠ్యపుస్తకాలు

### పంపిణి : డి ఈ ఓ శ్రీమతి డి. వాసంతి

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ మే 16 :*

హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణి 16052025న జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి డి. వాసంతి ప్రారంభించారు. కాజీపేట (24,972) మరియు కమలాపూర్ (15,932) మండలాలకు సంబంధించిన ప్రభుత్వ పాఠ్యపుస్తకములను సంబంధిత మండల విద్యాశాఖ అధికారి మరియు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ల ద్వారా పంపిణి చేశారు. ఇట్టి పాఠ్య పుస్తకములు పంపిణి చేయబడుచున్నవి. కావున ఎం ఈ ఓ లు మరియు క్లస్టర్ రిసోర్స్ పర్సన్లకు తెలియజేయనైనది.

## యంసిపిఐ(యు) లో భిన్నాభిప్రాయాలు దిద్దుబాటు

### ఐక్యతతో ముందుకు వెళ్ళాలని మే 2 న జోద్ పూర్ రాజస్తాన్ సమావేశం తీర్మానం

*మే 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

గత ఆరు సంవత్సరాలుగా పార్టీ లో నెలకొన్న భిన్నాభిప్రాయాలు చర్చలు తరువాత 2025 మే 2 వ తేదీన రాజస్థాన్ రాష్ట్రం జోద్ పూర్ లో కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్, కామ్రేడ్ కుల్దీప్ సింగ్ ల అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్, కామ్రేడ్ కుల్దీప్ సింగ్, కామ్రేడ్ గోపి కిషన్, కామ్రేడ్ ప్రేమ్ సింగ్ భంగ్, కామ్రేడ్ కిరణ్ జిత్ సింగ్ షేఖాన్, కామ్రేడ్ అనుభవ్ దాస్ శాస్త్రీ, కామ్రేడ్ రాంపాల్ షైనీ, కామ్రేడ్ మహేందర్ నేహా గార్లు ఈ సమావేశం లో పాల్గొన్నారు. పార్టీ లో తల ఎత్తున వివిధ భిన్నాభిప్రాయాల పై లోతుగా చర్చించి పార్టీ కార్యక్రమం,2006 లో యూనిటి చండీగఢ్ మహాసభ కార్యక్రమం వెలుగు లో నిర్మాణం పై చర్చ జరిగింది. చర్చల అనంతరం భిన్నాభిప్రాయాలు ఉన్నంత మాత్రాన పార్టీలో దూరంగా దూరంగా , ఉండటం కానీ ఇతర పేర్లతో పార్టీ నిర్మాణం నకు నష్టం చేసుకోవడం,దేశం లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో వేరు, వేరు గా ఉండటం సహేతుకమైన విధానం కాదని త్వరలో జాతీయ స్థాయిలో సమావేశం నిర్వహించి ఏక నిర్మాణం నకు చర్యలు తీసుకోవాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

## ఇంజినీరింగ్ ఫీజులు పెంచా లని అలోచన చేయడం సిగ్గు చేటు

### తి.నీదీళీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున

*మే 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

రాష్ట్రంలోని ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల ఫీజులు పెంచకుండా చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బీ కేటగిరి సీట్లను కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలని కోరారు.



డొనేషన్ల పేరుతో రూ. లక్షలు వసూలు చేస్తూ అనేక అక్రమాలకు పాల్పడుతున్న కాలేజీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రయివేటుఇంజినీరింగ్ కాలేజీలు ఫీజులు పెంచాలంటూ టీఏఎఫ్ఆర్సీ ముందు ప్రతిపాదనలు ఉంచాయని తెలిపారు. వాటిని తిరస్కరించాలని కోరారు. ఇప్పటికే ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీలు అధిక ఫీజులను వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడు తున్నాయని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ విద్యను పూర్తిగా వ్యాపారమయం మార్చాయని తెలిపారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్య అందకుండా పోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హతలేని వారితో కాలేజీలను నడిపిస్తున్నాయని పేర్కొన్నారు. తనిఖీల సమయంలో కొందరు అధ్యాపకులను నియమించు కుంటున్నాయని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణి

### హనుమకొండ డి ఈ ఓ డి. వాసంతి

*ప్రభాతవార్త,( విద్యా విభాగం) మే 16 ,*

హనుమకొండ హనుమకొండ జిల్లాలోని ప్రభు త్వ పాఠశాలల విద్యార్థులకు ఆదివారం ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారిణి డి. వాసంతి ప్రారంభించారు. కాజీపేట (24,972) మరియు కమలాపూర్ (15,932) మండలాలకు సంబంధించిన ప్రభుత్వ పాఠ్యపుస్తకములను సంబంధిత మండల విద్యాశాఖ అధికారి మరియు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ల ద్వారా పంపిణి చేశారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

### జ్ఞాపకాలను నెమరు వేసుకున్న స్టూడెంట్స్

*శాయంపేట, మే 16,(ప్రభాతవార్త)*

మండలంలోని కొప్పుల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996 1997 పదోతరగతి చదివిన విద్యార్థులు ఆత్మకూర్ మండలం లోని గుడెప్పాడ్ ఎన్ ఎస్ ఆర్ హోటల్ లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 28 ఏండ్ల తర్వాత తమ స్నేహితులు,చదువు



చెప్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు మురిసిపోయారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసు కుంటూ సందడిగా గడిపారు. విద్యార్థినీ, విద్యార్థులు ఒ కరిని ఒక రు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరైన ఉపాధ్యాయులు మల్లారెడ్డి, శ్రీనివాసాచారి,ఉమామహేశ్వర్ ,రాజ మల్లయ్య, మోహన్ రెడ్డి, సమ్మయ్య, మహిముద్దీన్, గ్రామ మాజీ సర్పంచ్ వంగాల నారాయణరెడ్డి, అప్పటి విద్యా కమిటీ చైర్మన్ తడుక రాజయ్య, అప్పటి అటెండర్ సాంబయ్య ను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి గురువులు ఆనందించారు. జీవి తంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదిం చారు.

## అన్ని సామాజిక వర్గాలకు విద్య , ఉద్యోగ, ఆరోగ్య ,ఆర్థిక సంక్షేమ,ఉపాధి ,రాజకీయ అవకాశాలు కల్పించాలి

### :పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్కే వెంకటేష్

*ప్రభాత వార్త ఎల్కతుర్తి..*

మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ ఆరెకటిక సంఘం నేత రావులకార్ వెంకటేశ్ మాట్లాడుతూ.. ఇటీవల కరీంనగర్ లో జరిగిన ఆరెకటికల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఆరెకటిక సంఘం ఉపాధ్యక్షుడు ఆర్కే వెంకటేష్ మాట్లాడుతూ ఏడు దశాబ్దాలుగా ఆరెకటికలకు అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటువిద్య ,ఉద్యోగ ,ఆర్థిక ,సంక్షేమ,రాజకీయ లబ్ధి చేకూరలేదని అన్నారు.నేడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలోనూ,శాసనమండలిలోనూ, పార్లమెంట్ లోనూ కూడా తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన అరె కటిక సామాజిక వర్గానికి చెందిన సభ్యుడు లేడని తన మనోగతాన్ని వ్యక్తం చేశారు. 70 సంవత్సరాల కాలం నుండి ఏలిన నేటి ప్రభుత్వం వరకు ఆరెకటిక సామాజిక వర్గానికి అన్ని అన్యాయాలే జరిగాయన్నారు.ఇవి ప్రభుత్వ వైఫల్యాలే అని ఈ సందర్భంగా అన్నారు . గత ప్రభుత్వము 10 సంవత్సరాల పాలనలో ఒరిగిందేమీ లేదని నేటి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వాలు యొక్క వైఫల్యమే అని ఆయన తీవ్ర విమర్శలు చేశారు. 2026 పార్లమెంటు నియోజకవర్గాల చట్టం పునర్విభజనలో భాగంగా 119 నుండి 143 శాసన సభ్యుల స్థానాలను పెంచాలని అన్నారు .శాసనమండలిలోనూ , టీచర్స్ ఎమ్మెల్సీ లలో ,పార్లమెంటు లోను తమ అరె కటిక సమాజానికి చెందిన సభ్యులకు అవకాశం ప్రభుత్వం కల్పించాలని ఈ సందర్భంగా అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఆరెకటికలుగా మేము కమ్యూనిటీ పరంగా ఎన్నో బాధలను అవమానాలను వృత్తిపరంగా అనుభవిస్తున్నామని మా సామాజిక వర్గం ఈశాన్య 12 రాష్ట్రాలలో ఎస్సి ఉపకులాలుగా ఉన్నాయని తెలియజేశారు . ప్రస్తుతము ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వంలో కొనసాగుతున్న వీరేంద్ర కుమార్ కటిక్ కూడా ఆరెకటిక సామాజిక వర్గానికి చెంది మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తికంఘర్ ఎంపీ స్థానానికి దళిత సామాజిక వర్గానికి చెందిన మేము గర్విస్తున్నామని ఆర్కే వెంకట్ అన్నారు . ప్రస్తుతం వీరేంద్ర కుమార్ సోషల్ జస్టిస్ మినిస్టర్ గా వ్యవహరిస్తున్నారని తెలియజేశారు .



## నేరాలు-దారుణాలు

## ఆదివాసీల సాంప్రదాయాలు ప్రతిబింబించేలా లోగోఉండాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 16 ప్రభాతవార్త :*

ములుగు జిల్లాలోని సమ్మక్క సారక్క ట్రైబల్ సెంట్రల్ యూనివర్సిటీ లోగో కమిటీ మొదటి మీటింగ్ ఎస్ఎస్టియు ఉపకులపతి ఆచార్య



వైయల్. శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం హైదరాబాదులో జరిగింది. కాకతీయ యూనివర్సిటీ జువాలజీ ఆచార్యులు ఈసం నారాయణ లోగో కమిటీ సభ్యులుగా ఉన్నారు. హైదరాబాదులో జరిగిన మొదటి మీటింగ్లో ఆచార్య ఈసం నారాయణ మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబెంచేలా లోగో ఉండాలని తెలిపారు. ఆదివాసీలు కోరుకున్న విధంగా సమ్మక్క సారక్క యూనివర్సిటీలో విధి విధానాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి ఆచార్య జయదీర్ తిరుమల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆచార్య వెంకటరామిరెడ్డి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 16 ప్రభాతవార్త :*

ఆగష్టు నెలలో కాకతీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ తెలంగాణా అకాడమీ అఫ్ సైన్సెస్ సంయుక్తంగా నిర్వహించు 3రోజుల తెలంగాణా



సైన్సు కాంగ్రెస్ - 2025"కు ఆర్గనైజింగ్ సెక్రటరీగా భౌతికశాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య బి. వెంకట్రామరెడ్డి ని నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారీచేసారు. విశ్వవిద్యాలయ ప్రతిపాదనల మేరకు హైదరాబాద్ తెలంగాణా అకాడమీ అఫ్ సైన్సెస్ జనరల్ సెక్రెటరి నుంచి "3 రోజుల తెలంగాణా సైన్సు కాంగ్రెస్ - 2025" నిర్వహించటానికి విశ్వవిద్యాలయానికి అనుమతి వచ్చింది అని ఆచార్య రామచంద్రం వెల్లడించారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య వెంకట్రామరెడ్డి ని అభినందించారు.

## కేయూ పీజీ సెమిస్టర్ పరీక్షలు యధావిదంగా జరుగుతాయి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 16 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ పి.జి. (ప్రొఫెషనల్ అండ్ నాన్ ప్రొఫెషనల్) నాల్గవ సెమిస్టర్ పరిక్షలు ముందుగా ప్రకటించిన విధంగా యధాతథంగా జరుగుతాయి అని, విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల,అడిషనల్ కంట్రోలర్లు డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్య, డాక్టర్ అసిం ఇక్బాల్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు, ఎం.బి.ఎ. నాల్గవ సెమిస్టర్ మే 17వ తేది నుంచి, ఎం.సి.ఎ. ఈనెల 21నుంచి, పి.జి. పరిక్షలు ఈనెల 20నుంచి జరుగుతాయని, దీని విషయంలో ఎటువంటి అపోహలు నమ్మవద్దు అని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ చూడవచ్చు అని వారు తెలిపారు.

## తొలగించని గ్రానేట్ రాయితో రోడ్డు ప్రమాదం

### క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో తరలింపు

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

రోడ్డు మీద గత కొన్ని రోజుల కిందట లారీ నుండి జరిపడిన గ్రానేట్ రాయి వలన శుక్రవారం రోజున జరిగిన రోడ్డు ప్రమాదం లో బైకు, టాటా ఏసీ ఎదురెదురుగా ఢీకొట్టుకున్న ఘటన లో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.




# కాళేశ్వరం పుష్కరాల్లో ప్రభుత్వం
# మంజూరు చేసిన 25 కోట్లు ఏమయ్యాయి...?

**విలేకరుల సమావేశం లో**

**ప్రశ్నించి కమల నాథులు**

*మహాదేవపూర్, మే 16, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని కాళేశ్వరం గ్రామంలో సరస్వతి పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం అభివృద్ధి పనులలో లోపాలు, ప్రజల అసౌకర్యాల గురించి కమల నాథులు సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈరోజు కాళేశ్వరానికి ప్రభుత్వం 25కోట్లు మంజూరు చేసిన కానీ, పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న మాదిరి ఉన్నాయని, ఉత్తర్ ప్రదేశ్ ప్రయాగరాజ్ తరహాలో కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు నిర్వహిస్తున్నాం అని గొప్పలు చెప్పుకోవడం వరకే,ఇక్కడ చూస్తే చుట్టూ ఉన్న నాలుగు రాష్ట్రాల నుండి లక్షల్లో భక్తులు వస్తారని, వారికి సరి అయిన సౌకర్యాలు ఏర్పాటు చెయ్యాలని,పుష్కర గాట్ వద్ద భక్తులకు డ్రెసింగ్ రూమ్స్ కూడా సరిగా లేవని,మహిళలకు బట్టలు మార్చుకునే రూమ్ లు ఏర్పాటు చెయ్యాలని, విఐపి గాట్ లో మాత్రం సౌకర్యవంతమైన డ్రెస్సింగ్ రూమ్స్ ఏర్పాటు చేసుకున్నారని,అలాగే విఐపి గాట్ వద్ద వారికి గుడారాలు ఏర్పాటు చేసుకున్నారని, కనీసం భక్తులకు ఎండాకాలం దృష్ట్యా కొంత సేపు సేదతీరడానికి టెంట్లు కూడా వెయ్యలేదని, కనీసం త్రాగు నీరు కూడా లేని పరిస్థితి ఉందని,అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులకే క్యాంట్రాక్టులు ఇచ్చి పనులు చేపించారాని,అలాగే పుష్కరాల ఏర్పాటులో ప్రభుత్వం విఫలం అయిందని, నిధులు ఫుల్, పనులు మాత్రం నిల్ అని,అలాగే మొన్న ముఖ్య మంత్రి గారి రాక కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లలో మంత్రుల కాళ్ళ కింద సరస్వతి అమ్మవారి ఫ్లెక్సీని ఏర్పాటు చేసి సాక్షాత్తు అమ్మవారిని అవమానించారాని, అలాగే మొన్న రామప్ప కి ప్రపంచ అందాల పోటీలో పాల్గొనే ప్రపంచ సుందరీమణులకు మన తెలంగాణ ఆడపడుచులతో వారి కాళ్ళను కడిగిచ్చి మన ఆడిబిడ్డల ను అవమాన పరిచరని దానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోని, మన యావత్ తెలంగాణ ఆడిబిడ్డలందరికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చెయ్యడం జరిగిందిఅలాగే కలెక్టర్ గారిని, కాళేశ్వరం ఈఓ గారిని కలిసి భక్తులకు సరియైన సౌకర్యాలు కల్పించాలని కోరడం జరిగింది, ఈ కార్యక్రమం లో బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డిగారు, బీజేపీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి గారు ,రాష్ట్ర అధికార ప్రతినిధి చంద్రుపట్ల కీర్తి రెడ్డి గారు,బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డిగారు, బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్,పగే రంజిత్,పూర్ణచందర్, శ్రీకాంత్,జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల శ్రీధర్,మండల ప్రధాన కార్యదర్శి సూరం మహేష్ రెడ్డి,బొల్లం కిషన్ బీజేపీ నాయకులు శ్రీనివాస్, ఐలయ్య,రవి,, శంకర్, వెంకటేష్, పూర్ణచెందర్, రాంరెడ్డి, ప్రశాంత్,శ్రీకాంత్, రాజు,రాకేష్, శేఖర్ సంతోష్,సంపత్ కార్యకర్తలు, పాల్గొన్నారు,

## కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం

*నడిగూడెం, మే 16, ప్రభాతవార్త:*



స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవాలయానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి దాతలు ముందుకు వచ్చి శుక్రవారం విరాళం ప్రకటించారు. రాయి కింది వెంకటేష్ గౌడ్, కళ్యాణి దంపతులు రూ.10, 116 ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వందనపు సూర్య

## సిరిపురంలో బడిబాట

*నడిగూడెం, మే 16, ప్రభాతవార్త:*



మండలంలోని సిరిపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల 2 ఉపాధ్యాయులు శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ చేపట్టారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. మహిళా సమాఖ్య సంఘ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు బుర్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపుకు సహకరించాలని కోరారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి శ్రీ శైలజ, పాల్గొన్నారు.

## మండల వాసికి డాక్టరేట్

*నడిగూడెం, మే 16, ప్రభాతవార్త:*




మండలంలోని కాగిత రామచంద్ర పురం గ్రామానికి చెందిన అలుగుబెల్లి మోనిక రెడ్డి శుక్రవారం హైదరాబాద్ చైతన్య డీమ్డ్ యూని వర్సిటీలో డాక్టరేట్ స్వీకరించారు. డెవలప్మెంట్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ పాలిడి లిపిడ్ నానో ప్రాక్టికల్స్ ఎ మోడ్రన్ ఫార్ములేషన్ అప్రోచ్ ఇన్ డ్రగ్ డెలివరీ సిస్టం అనే అంశంపై మోనిక రెడ్డి పరిశోధన చేశారు. ఆ తర్వాత పరిశోధనకు సంబంధించి విషయాలను డీమ్డ్ యూనివర్సిటీలో అందజేశారు. ఆ తర్వాత ఆమెకుడాక్టరేట్‌ప్రధానం చేశారు. రిజిస్ట్రార్ రవీందర్, డీన్ శంకరయ్య, గైడ్ డానియల్, ఆర్ అండ్ డి డీన్ క్రిస్టోఫర్ లు ఆమెకు డాక్టరేట్ అందజేశారు. డాక్టరేట్ అందుకున్న మో నిక రెడ్డిని గ్రామస్తులు, యూనివర్సిటీ అధికారులూ ఆమెను అభినందించారు.

## దరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం, మే 16, ప్రభాతవార్త:*

పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు 202526 విద్యా సంవత్సరంలో కార్పొరేట్ కళాశాలలో ఇంటర్ విద్యను అభ్యసించేందుకు ఎప్ సెట్ లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి దయానందరాణి తెలిపారు. ఎప్ సెట్ లో ప్రవేశానికి ఈనెల 31 లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టి, బీసీ, పిహెచ్చి, మైనార్టీ విద్యార్థులు వెబ్సైట్లో సంబంధిత ధ్రువపత్రాలతో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 400 పైన మార్కులు సాధించిన విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉందన్నారు. జూన్ 5న ఎంపిక చేస్తారన్నారు. ఎంపికైన విద్యార్థుల ధృవ పత్రాలను జూన్ 10న పరిశీలించి ఆయా కళాశాలల కేటాయించనున్నట్లు తెలిపారు. ఎస్సీ కులానికి చెందిన విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం కింద అందించనున్నట్లు తెలిపారు. ఈనెల 19 వరకు దరఖాస్తులు చేసుకునేందుకు తుది గడువు అని అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రోడ్డు పనుల పేరుతో చెరువు మట్టి తరలింపు-అడ్డుకున్న గ్రామస్తులు

**ఓ మాజీ ఎమ్మెల్యే కుమారుడు**
**కాంట్రాక్టర్ కావడంతో రంగంలోకి**
**రెవెన్యూ పోలీస్ అధికారులు**

*అనంతగిరి మే 16 ప్రభాత వార్త :*

ప్రభుత్వ చెరువుల నుంచి ఏలాంటి మట్టిని తరలించాలన్న సంబంధిత అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలని నిబంధనలో ఉన్నా ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ప్రభుత్వ



చెరువుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు.ప్రభుత్వ చెరువులను కాపాడాల్సిన అధికారులు మౌనం పాటించవటట్ల వలు అనుమానాలు తలెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో అక్రమంగా



అనుమతులు లేకుండా గిద్దెకుంట చెరువు నుండి తరలిస్తున్న మట్టి వాహనాలను గ్రామస్తులు అడ్డుకున్నారు.రోడ్డు పనుల పేరుతో మట్టిని దళారులు వాణిజ్య అవసరాలకు తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు.రెవెన్యూ అధికారులు అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న వారికి వత్తాసు పలుకుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఓ మాజీ ఎమ్మెల్యే కుమారుడు కాంట్రాక్టర్ కావడంతో అనుమతులు లేకుండానే మట్టిని తరలిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.సామాన్యులు ఇల్లు కట్టుకునేందుకు పిరికెడు మట్టి చెరువు నుండి తరలించాలన్న అనుమతులు కావాలంటూ నిబంధనలు సూచించే అధికారులు ఆ బడా మాజీ ప్రజాప్రతినిధికి నిబంధనలు ఎందుకు వర్తించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.పేదవాడికి ఒక న్యాయం ప్రజాప్రతినిధులకు ఒక న్యాయమా అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పోలీస్ రెవెన్యూ అధికారులు అనుమతులు లేకపోయినా ఉన్నాయని గ్రామ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలోని చెరువు మట్టిని వివిధ అవసరాలకు గ్రామానికి ఉపయోగపడే విధంగానే ఉపయోగించాలని మట్టిని తరలించడం ద్వారా రానున్న రోజుల్లో గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని తెలియజేశారు.గ్రామం నుండి మట్టిని



తరలించడం ద్వారా రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.ఉన్నత అధికారులు స్పందించి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మట్టి తవ్వకాలను వెంటనే నిలుపుదల చేసి గ్రామంలో బహుళ ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## దేవస్థాన కమిటీకి దస్తావేజులు అందజేత

*మునగాల మే 16 ప్రభాతవార్త*



శ్రీరామ లింగేశ్వర హనుమాన్ దేవాలయానికి ఎకరం భూమి తన తధానంతరం చెందాలని కీర్తిశేషులు పెనుగొండ విశ్వనాథం సీతారత్నం వాగ్దానం మేరకు శుక్రవారం కుమార్తెలు అట్టి భూమిని దేవాలయం పేరున రిజిస్ట్రేషన్ చేసి రిజిస్ట్రేషన్ దస్తావేజులు దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానా అధ్యక్షులు తూములు. వీరస్వామి మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధికి గ్రామానికి చెందిన పెనుగొండ.విశ్వనాథం సీతారత్నం పేరు మీదుగా భూమి ఇవ్వడం అభినందనీయమన్నారు. రామలింగేశ్వర ఆలయ దేవాలయం అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నల్లపాటి శ్రీనివాస్ గంధం అంజయ్య పివిడి ప్రసాద్ ఉపేందర్ సైదారావు గురుమూర్తి వెంకన్న విశ్వనాథం కుమార్తెలు పాల్గొన్నారు.

## జాతీయ డెంగ్యూ నివారణ డే అవగాహన ర్యాలీ

*మునగాల మే 16 ప్రభాతవార్త*



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ నివారణ డే సందర్భంగా ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి డాక్టర్ బి. వినయ్ కుమార్ మాట్లాడుతూ డెంగ్యూ వైరస్ వ్యాధిని హాని కలిగించే ఎడిస్ ఇజాప్టై (టైగర్)దోమ మన ఇంటి పరిసరాలలో చిన్న చిన్న పాత్రలలో స్థావరం ఏర్పాటు చేసుకొని పగటి పూట కుట్టడం జరుగుతుందని తెలిపారు. వారానికి ఒక సారి ఇంటి పరిసరాల్లో లార్వా ( తొక పురుగులు) లేకుండా చేసుకోవాలని ప్రజలను కోరారు. ప్రతి మంగళవారం మరియు ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని ఆరోగ్య విస్తరణ అధికారి భాస్కర్ రాజు తెలిపారు.ఈ కార్యక్రమంల సూపర్ వైజర్ బి జయమ్మ ఏఎన్ఎంలు పద్మ ఆశాలు జ్యోతి రమణ నర్సింగ్ ఆఫీసర్ సునీత ఫార్మసిస్ట్ శాంతయ్య ,అరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వరంగల్ పార్లమెంట్ పరిధిలోని విద్యా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీ కావ్య

ప్రభాతవార్త, హనుమకొండ విద్యా విభాగం మే 16:

వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి మరియు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా పథకాల అమలుపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వరంగల్, హనుమకొండ, జనగామ, భూపాలపల్లి జిల్లాల విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ.... సమగ్ర శిక్షా అభియాన్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, వంటి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముఖ్యమైన విద్యా పథకాల అమలుపై అధికారుల నుండి వివరాలు కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, టాయిలెట్లు, తాగునీరు, డిజిటల్ తరగతి గదులు, మరియు లైబ్రరీల ఏర్పాట్లపై సమీక్షి ంచారు. విద్యార్థుల హాజరు శాతం, మరియు డ్రాప్అౌట్ సమస్యలపై చర్చించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా పథకాల అమలులో పారదర్శకత మరియు సమర్థత పెంచాలని ఈ సందర్భంగా ఎంపీ సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల అభివృద్ధికి స్థానికంగా ఏర్పడిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు మరింత ప్రభావవంతంగా పనిచేయాలన్నారు. ఇది విద్యార్థుల భవిష్యత్‌కు మూలస్తంభంగా మారే కార్యక్రమం కావడంతో, ప్రతి ఒక్క విద్యా పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలని కడియం కావ్య అన్నారు. ఈ సమావేశంలో జిల్లాల విద్యాశాఖ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు



# మారోజు వీరన్న స్ఫూర్తితో బహుజన రాజ్యాన్ని సాధిద్దాం

**వీరన్న వర్థంతిలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్**

మే 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య భారతదేశంలో స్వాతంత్రం సిద్ధించి 75 ఏండ్లు గడిచినా మెజార్టీ ప్రజలు దోపిడీకి గురవుతూనే ఉన్నారని, సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా సాధించాలంటే బహుజన రాజ్యములోనే సాధ్యమని కామ్రేడ్ మారోజు వీరన్న స్పూర్తితో దళిత బహుజనులు ఐక్యతగా రాజకీయ చైతన్యం చెంది బహుజన రాజ్యాధికారాన్ని చేపట్టాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో శుక్రవారం జరిగిన మారోజు వీరన్న 26 వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని వీరన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. కుల వర్గ నిర్మూలన జమిలి పోరాట యోధుడు, ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుడు కామ్రేడ్ మారోజు వీరన్న స్పూర్తి నేటి బహుజన ఉద్యమాలకు చాలా అవసరమని బ్రాహ్మణీయ భావజాలంతో వేల కులాలుగా విడగొట్టబడిన దళిత, ఆదివాసీ, బహుజన కులాలు ఎంతో దోపిడీకి గురవుతున్నారని, శత్రువు ఎవరో మిత్రువు ఎవరో తెలియని బానిసత్వంలో బహుజన సమాజముందని, నిత్యం శ్రమలో, ఉత్పత్తిలో జీవనం కొనసాగిస్తున్న బహుజన శక్తిని రాజకీయ శక్తిగా మార్చాల్సిన అవసరముందని, బహుజన సమాజం నుండి ఎదిగిన వారు మిగతా సమాజ అభివృద్ధికి కృషి చేసిన నాడే బహుజన రాజ్యాధికారం సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్, ఎంసిపిఐ(యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసరెడ్డి, బి.సి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధానకార్యదర్శి నేదునూరి రాజమౌళి, బి.సి మేధావుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొంగ వీరాస్వామి మాట్లాడుతూ ఉదార స్వభావ రాజకీయాలతో అధికారంలోకి వచ్చిన బిజెపి ఉగ్రవాద రాజకీయాలను చేస్తుందని, మెజార్టీ ప్రజలైన బహుజన సమాజాన్ని విడదీసి ఆదివాసులు, దళితులపై దాడులు చేస్తూ, చంపుతూ హింసా రాజకీయాలకు తెగబడిందని, బి.సి ప్రజల శ్రమను దోచుకొని అణచివేస్తున్నారని అన్నారు. ఇండియాలో ఏమి చేయాలి, ఎలాంటి ఉద్యమాలు చేయాలో 27 ఏండ్ల క్రితమే సూత్రీకరించారని, కమ్యూనిస్టు పార్టీల ఉద్యమాల్లో ఉన్న లోపాలను ఎత్తి చూపి ప్రజలు స్వీకరించే ఉద్యమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. గత 70 ఏండ్లుగా దేశాన్ని పాలించిన పాలకులు ప్రజల అభివృద్ధి కోసం పాలన చేయలేదని, నిత్యం ప్రజలను దోపిడీ చేసే ప్రజా వ్యతిరేక పార్టీలుగానే ఉన్నాయని అన్నారు. ప్రగతిశీల శక్తులు, బహుజన వాదులు ఏకమై ప్రజా పాలన దిశగా అడుగుకు వేసి, మహాత్మా జ్యోతిరావు పూలే, పెరియార్ బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షీరామ్ లు కలలుకన్న బహుజన రాజ్య స్థాపన చేయాలని అన్నారు. జనగణన లో కుల గణన పై కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉండాలని, కులగణన చేసి చేతులు దులుపుకుంటే బహుజన సమాజం ఊరుకోదని, చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించి వేల ఏండ్లుగా దోపిడీకి గురైన అణగారిన వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధికి ప్రణాళికలు రచించి అమలు పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జాక్ చైర్మన్ తాడిశెట్టి క్రాంతి కుమార్, న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు నున్న అప్పారావు, టిజెఎస్ జిల్లా అధ్యక్షులు చిల్ల రాజేంద్రప్రసాద్, ఎ ఐ ఎఫ్ డి వై రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, ఎంసిపి(ఐ) నాయకులు చీపురు ఒదయ్య, ఐతం నగేష్, న్యాయవాది అనిల్, వివిధ సంఘాల నాయకులు రాసమల్ల లక్ష్మణ్, పెండెల సంపత్, జంగిలి శ్రీనివాస్, పెండ్లి అశోక్ బాబు, పి వెంకటాచారి, ఎన్ రవికుమార్, రాచమల్ల శ్రీనివాస్, బానోత్ సునీల్ నాయక్, నారాయణగిరి రాజు, బిరుదురాజు శ్రీధర్ రాజు, ఫరీద తదితరులు పాల్గొన్నారు.



# సమయపాలన పాటించని సోషల్ వెల్ఫేర్ వార్డెన్స్ పై చర్యలు తీసుకోవాలి

**పి డి ఎస్ యు హన్మకొండ జిల్లా కార్యదర్శి రాచకొండ రంజిత్ కుమార్**

మే 16, ప్రభాతవార్త , హన్మకొండ టౌన్ :

సమయపాలన పాటించని సోషల్ వెల్ఫేర్ వార్డెన్స్ పై చర్యలు తీసుకోవాలని శుక్రవారం పి డి ఎస్ యు హనంకొండ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో బీసీ వెల్ఫేర్ అడిషనల్ డీడీ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం హనంకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్ కుమార్శుక్రవారం పి డి ఎస్ యు హనంకొండ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసులో అడిషనల్ డిడి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు హనంకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వంశీకృష్ణ రంజిత్ కుమార్ మాట్లాడుతూ, శుక్రవారం హనంకొండ జిల్లా పరిధిలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ సమస్యల వలయంగా మారాయి అని అన్నారు. హాస్టల్ వార్డెన్స్ సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారని హాస్టల్స్ లో విద్యార్థులకు సరైన ఆహారం అందించకుండా అనేక అవకతవకలు పాల్పడుతున్నారని వారు తెలిపారు, విధులను సరిగ్గా నిర్వహించని వార్డెన్స్ పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు ఆదిత్య ఠాగూర్ కలాం, చరణ్, వంశీ , ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాల ముద్దు ప్రైవేట్ పాఠశాల వద్దు

రాయపర్తి ప్రభాతవార్త మే 16

రాయపర్తి మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు ఎం. సతీష్ కుమార్, రాయపర్తి



గ్రామంలో ప్రో. జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి వాడ ఇల్లు ఇల్లు తిరిగి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి. వారికి ఉన్నతమైన విద్యను అందిస్తూ మెరుగైన ప్రతిభ కనబరిచే విధంగా పిల్లలను తీర్చిదిద్దుతామని తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమమైన మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు తగిన శిక్షణ పొంది ఉంటారు. మన ఊరి బడిలోనే చేర్పించండి. అని తెలియజేశారు. బడి మనదే, బాధ్యత మనదే, ప్రభుత్వ బడి, ప్రజల బడి, అనే కరపత్రాలు కొట్టించి ప్రవేట్ కన్నా మేమే అత్యుత్తమైన బోధన చేస్తామని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో, ఉపాధ్యాయురాలు, ఎం స్వాతి, ఎం శ్రీదేవి, బి లక్షి ్మ, ఉపాధ్యాయులు, కే మురళి, కె వివేక్, డి నరేష్, ఎం రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

# సరస్వతీ పుష్కరాలకు ఆర్టీసీ భారీ ఏర్పాట్లు

**పుష్కరాలకు పోటెత్తిన మహాలక్ష్మి లు కాలేశ్వరం కు**

**మొదటిరోజు గురువారం 6,500 మంది ప్రయాణికులు**

**రెండవ రోజు శుక్రవారం 10,000 మంది ప్రయాణికులు**

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

మే 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

సరస్వతి పుష్కరాలకు ఉమ్మడి వరంగల్ జిల్లా లోని తొమ్మిది డిపోల నుండి కాలేశ్వరం కు మొదటిరోజు 6,500 మంది ప్రయాణికులు, రెండవ రోజు శుక్రవారం 10,000 మంది ప్రయాణికులు ప్రయాణించినట్లు ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ప్రభాతవార్తకు తెలియజేశారు. అత్యధికంగా హనుమకొండ, భూపాలపల్లి నుండి ప్రయాణికులు కాలేశ్వరం ప్రయాణించినట్లు తెలియజేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ప్రయాణికులు హనుమకొండ భూపాలపల్లి నుండి అత్యధిక ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని అన్నారు. అత్యధిక భాగం మహాలక్షి ్మ పథకం ప్రయాణికులు (మహిళా ప్రయాణికులు) ఉన్నారని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ఆర్టీసీకి, మహిళ ప్రయాణికులకు వరంగా మారిందని అన్నారు. శనివారం నుండి అత్యధికంగా ప్రయాణికులు ప్రయాణించవచ్చని అంచనా వేస్తున్నామని, ప్రయాణికులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామని అన్నారు. పుష్కర ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సురక్షి తంగా గమ్యస్థానాలు చేరాలని అన్నారు. సురక్షి త ప్రయాణానికి ప్రమాద రహిత ప్రయాణానికి మరో పేరే ఆర్టీసీ అని, ప్రజలందరూ ఆర్టీసీ ని ఆదరించి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని అన్నారు. పుష్కరాలకు ఆర్టీసీ స్పెషల్ బస్సులు మరియు మహాలక్షి ్మ పథకం అమలుకు అత్యధిక బస్సులను ఏర్పాటు చేశామని అన్నారు. పుష్కర ప్రయాణికులు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి క్షేమంగా, సురక్షి తంగా గమ్యస్థానాలు చేరాలని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ప్రభాతవార్త ద్వారా సరస్వతి పుష్కర ప్రయాణికులకు తెలియజేశారు.



# చివరి గింజ వరకు మద్దతు ధరపై దాన్యం కొనుగోలు

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**తడిచిన ధాన్యాన్ని రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలి**

**హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు**

**ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**

*ములుగు, మే 16, ప్రభాతవార్త :*

యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని ధాన్యం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ 70 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తుందని , వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియా లో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తల స్పందించాలని, తప్పుడు వార్తలను తీప్పికొట్టాలని సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు. రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి




కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగ్లు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. తడిచిన ధాన్యాన్ని కూడా రైతు సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారురైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దానం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు. జనవరి 26, 2025 తరువాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57, 467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, వీటి ద్వారా 16 లక్షల 67 వేల 936 మంది ప్రజలకు అదనంగా రేషన్ అందుతుందని మంత్రి తెలిపారు. మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేసి అర్హులకు రేషన్ కార్డులను జారీ చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వా నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్ధంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతి పై కలెక్టర్ మీడియా సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలు ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని అన్నారు. గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 202223 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 202324 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యము కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షి స్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వార్తా పత్రికలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు. ధాన్యం రవాణా కు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోకపోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మందు లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, తోపాటు అదనపు కలెక్టర్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల, సంపత్ రావు, సివిల్ సప్లై డిఎం రాంపతి, జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా ఫైజల్ హుస్సేని, ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మారుమోగిన రామనామం హనుమాన్ భక్తుల నగర సంకీర్తన

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండల కేంద్రంలోని హనుమాన్ భక్తులు శుక్రవారం నగర సంకీర్తన ఘనంగా నిర్వహించారు. ఈ నగర సంకీర్తన హనుమాన్ దేవాలయం నుండి మొదలుకొని గ్రామ వీధులలో తిరిగి తిరిగి దేవాలయం వరకు కొనసాగింది. నగర సంకీర్తనకు స్త్రీలు మంగళహారతులతో స్వాగతం పలికారు. భక్తి భావ గీతాలతో జై శ్రీరామ్ అనే నినాదాలతో వీధుల్లో రామనామం మారుమోగాయి. ఈ సందర్భంగా హనుమా భక్తులు మాట్లాడుతూ.. నగర సంకీర్తనకు వివిధ రకాలుగా సహకరించిన



భక్తులకు ఆ భగవంతుని కృప కటాక్షాలు వారి కుటుంబానికి, వారికి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు శ్రీనివాస్, మహేం దర్ గౌడ్, తిరుపతి, స్వాము లు దేవేం దర్, రాజు, అనిల్, వీనిల్, రమేష్, సాంబ య్య, రామా చారి, సదా చారి, సతీష్ తో పాటు 100 మంది స్వాములు పాల్గొన్నారు.




## బడే నాగజ్యోతి జగదీష్‌ల పెళ్లిరోజు వేడుకలు

**పెళ్లిరోజు సందర్భంగా శాలువాతో సన్మానం, మెమొంటో అందజేసిన కార్యకర్తలు**

*ములుగు, మే 16, ప్రభాతవార్త :*



బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి జగదీష్ ల పెళ్లిరోజు సందర్భంగా కార్యకర్తల మధ్య కేకు కట్ చేసి మిఠాయిలు పంచి పెళ్లిరోజు వేడుకలు జరుపుకున్నారు. తదనంతరంకార్యకర్తలు శాలువాతో సన్మానం చేసి మెమొంటో అందజేసిన పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుణ్య దంపతులకు అష్ట ఐశ్వర్య ఆయురారోగ్యాలు ప్రసాదించవలెనని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఇలాంటి పెళ్లి రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎటునాగరం మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, తుమ్మ మల్లారెడ్డి, దుర్గం రమణయ్య, ఎండి కాజా పాషా, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వాపూర్ ఐకెపి సెంటర్లో 50 బస్తాల మాయంపై న్యాయ విచరం జరిపి రైతులను ఆదుకోవాలి.

**శాటేజీ పేరుతో రైతు లను నిండా ముంచుతున్న రైస్ మిలర్స్**

**సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్**

*ములుగు, మే 16, ప్రభాత వార్త :*

ధాన్యం శాటేజీ పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నారైస్ మిలర్స్ ఆగడాలను అరికట్టాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలని సిపిఎం నాయకులు గుండెబోయిన రవిగౌడ్ అధికారులను కోరారు. ఈమెరకు ఆయన మాట్లాడుతూ సర్వాపూర్ ఐకేపీ సెంటర్ లో 50 బస్తాల మాయం పై విచారణ జరిపి రైతు లకు న్యాయం చేయాలనీ రవిగౌడ్ కోరారు. ఒక పక్కన అధికారులు తరుగు లేకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చెప్పుతున్నా అది ఆచరణలో అమలు కావడం లేదని అన్నారు. ఈ సంవత్సరం ఇప్పటి పంటకు ఐదు కిలోల నుండి పైకి కటింగ్ జరుగడం చాలా బాధాకరం అని అన్నారు. తక్షణమే ఎటువంటి కటింగ్. శాటేజీలేకుండా ధాన్యం కొనుగోలు చేయాలనీ కోరారు. నిబంధనల ప్రకారం మ్యాచర్ వచ్చినంక మిల్లర్స్ వద్దకు రైతులు పోవాల్సిన అవసరం ఏముందని అన్నారు.. ఈ కార్యక్రమం లో జాజ నరసింహులు, మొడెం సాంబయ్య, ఆవుల లక్షి ్మ నారాయణ, గైకాడి సారస్వామి, సల్లూరి వీరస్వామి, గణేష్ తో పాటు 20 మంది రైతులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న రైతులకు నష్ట పరిహారం వెంటనే చెల్లించాలి

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి**

*ఏటూరునాగారం రూరల్,మే 16, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తుమ్మల వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మాట్లాడుతూ, ములుగు జిల్లాలో మొక్కజొన్న రైతులు నష్టపోయి నెలలు గడుస్తున్న ఈరోజుకు నష్టపరిహారం అందలేదని జిల్లా వ్యాప్తంగా సర్వే చేసి నష్టం అంచనా వేసి విత్తన కంపెనీలతో పలు దఫాలుగా చర్చించిన ప్రయోజనం లేదని ఇప్పటికే నాలుగు రకాల వర్గీకరించి నష్టపరిహారం చెల్లిస్తామని ప్రకటించిన అది రైతులకు అందడం లేదని వెంటనే ములుగు జిల్లాలో మొక్కజొన్న విత్తన కంపెనీలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు నష్టపరిహారం వెంటనే ఎకరాకు లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రైతులు ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారని పేర్కొన్నారు. అంతే కాకుండా ఏటూరునాగారం మండలంలో మెయిల్ ఫిమేల్ వరి విత్తనాలు బేయర్ కంపెనీ, ఇండో అమెరికన్ కంపెనీ, కావేరి, నూజివీడు అనేక కంపెనీలు రైతులు మధ్యవర్తి వందలాది ఎకరాలు నాట్లు వేశారని ఎకరాకు ఒక్కటికి పూర్తిగా నష్టపోతే 70000 నుండి 80 వేల వరకు ఇస్తామని ప్రకటించి రైతులకు ముందస్తు పెట్టుబడులు పెట్టి రైతులని ఆకట్టుకున్నారని, ఈరోజు ముఖం చాటేసి రైతులకు నష్టపరిహారం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. మేల్ ఫిమేల్ కంపెనీలు కూడా వెంటనే రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి సంబంధం లేకుండా వ్యవసాయ శాఖకు సంబంధం లేకుండా ఏజెన్సీ జిల్లాలో విత్తన కంపెనీలు రైతుల ను మోసం చేస్తున్నాయని ప్రభుత్వ ఇప్పటికైనా జిల్లాలో వచ్చే మొక్కజొన్న, వరి మెయిల్ ఫిమేల్ కంపెనీల వివరాలు జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో నమోదు చేయాలని కోరారు. లేనియెడల విత్తన కంపెనీలకు పర్మిషన్ ఇవ్వొద్దని పేర్కొన్నారు. లేనియెడల భవిష్యత్తులో రైతులకు ఇలాంటి సమస్యలు అనేకం వస్తాయని పేర్కొన్నారు. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని జిల్లాలో తడిసిన ధాన్యం తరుగు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా, జిల్లా కమిటీ సభ్యులు వడకాపురం సారయ్య, ఎండి యాకూబ్, కావ కోటేశ్వరరావు, సురేష్ ఎస్కె పాషా, గౌరారపు చంద్రశేఖర్, ఎల్ పి రవి తదితరులు పాల్గొన్నారు.

# శిర్సాజు బాలరాజు జాతర విజయవంతం చేయండి,,!!

**ఇరప వంశం ఇలవేల్పు ఈజాతర**

**శిర్రాజు మహ జాతర పోస్టర్**

**ఆవిష్కరణ..**

**తాడ్వాయి మాజీ సర్పంచ్**

**ఇరప సునీల్ దొర. వెల్లడి.**

*తాడ్వాయి ప్రభాతవార్తమే15*



తేదీ: 16.05.2025 శుక్రవారం అనగా ఈరోజున తాడ్వాయి మండల కేంద్రంలో భద్రాద్రి కొత్తగుడెం జిల్లా , చర్ల మండలం , కొయ్యూర్ గ్రామంలో జూన్ 08 నుండి జూన్ 11 వరకు జరగబోయే శిరాజు మహా జాతర పోస్టర్ ఆవిష్కరణ తాడ్వాయి మండల యూత్ నాయకులతో కలిసి ఆవిష్కరించిన తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇరప సునీల్ దొర.కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి కోయ సమాజంలో ఇరప వంశంనకు పత్యేకమైన చరిత్ర ఉంది. ఇరప వంశస్థులు అందరు తమ పూర్వ చరిత్రను తమ ముందు తరాలకు తెలియజేయ వలసిన సమయం ఆసన్న మైనది. దానితోపాటు ఇలవేల్పు పూర్వ చరిత్రను, సంస్కృతి సాంప ద్రాయలను, గొట్టు, గోత్రాల ను వాని వరసల ను, నేటియువత కు తెలియజేయటం చాలా పద్రానం కావున వివిధ ప్రాంతాలలో ఉంటున్నటు వంటి ఇరప వంశస్థులు కుటుంబసమేతంగా మహా జాతరకు హాజరు అవ్వాలని ఇరప వంశస్థుల కు అందరికి పేరు పేరున ఆహ్వానం పలుకుచున్నాము. ఇరప వంశం ఏర్పడిన తర్వాత సందర్భాన్నిబట్టి లేదా వారు చేసిన పని విదానాన్ని బట్టి లేదా వారు ఆవాస మున్న ప్రాంతాన్ని బట్టి ఇరప వంశం నుండి అనేక వంశాలు ఏర్పడినవి అనగా పండా, పండోలు, కోన, ఉబ్బ, ఉబ్బా, బొమ్మ, సురిటి, కోనబోయిన, కుర్సపల్లి, కోర్నిబల్లి, చెట్టుపల్లి, పోలుచెట్టు, బొర్ర, తాటిర్స, ముయ్యబోయిన, పొయ్యిర్స, పెద్దఇరప, నిమ్మచెట్టు, చిన్నఇరప, జెడల, గడ్డం, కర్రిగొడ్ల, తెల్లగొడ్ల, కంబాలపల్లి, శివం, పూజారి, దేవరి, ఏల్పుల, చదువుల, కొప్పుల, ఎల్లగొడ్ల, గొడుగుబండ, బైట, బాటే, బడిద, చిన్నింటి, పెద్దింట్, నడిపింటి, వేల్పుల, బుగ్గ(ఇరప), కల్లేదారు, దొర, బండ, మల్లూరు, ఈ ఇంటిపేర్లు కల్గిన వారు అందరు ఇరప వంశం నుండి ఏర్పడినవారే అని గ్రహించాలి, మరియు వారి వారి ఇంటిపేరు ఏర్పడిన విధానం పూర్వచరిత్ర ఆయాయింటిపేర్లు కల్గినటువంటివారు పెద్దలను అడిగితెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ మహా జాతర సమయంలో ది10062025 ఉదయం 10గం నుండి సాయంత్రం వరకు పై వంశాల పూర్వచరిత్ర, ఇలవేల్పు పూర్వచరిత్రను క్షుణ్ణంగా వివరించడం జరుగుతుంది. కావునా వివిధ ప్రాంతాల ఇరప వంశస్థులు అందరు తప్పకుండా హాజరుకావాలి. ఇరప వంశస్థులు అందరు మహాజాతరను ఘనంగా నిర్వహించటం కోసం ఇంటికి 1000రూ చొప్పున జాతర ఖిపంపిడిఖి ఇవ్వాలని పెద్దలు నిర్ణయించారు. అలాగే ఉద్యోగులు తమవంతు గుడి అభివృద్ధికోసం 10,000రూ చెల్లించగలరు, కావున వివిధ ప్రాంతాల ఇరప వంశస్థులు ప్రతి కుటుంబం నుండి ది31052025 లోపు కోశాధికారికి తమవంతు 1000రూ చెల్లించి తగు రశీదును పొందాలని కోరుచున్నాము. శిరాజు ఇలవేల్పుని స్మరించటంవలన, ఇలావేల్పుని దర్శించుకుని ఆ ఇలవేల్పు శక్తులని పూజించి తీర్థప్రసాదాలు స్వీకరించినచో కోరుకున్న కోరికలు, ఇబ్బందులు తీరుతాయి, సంతానం లేనివారికి సంతానభాగ్యం కలుగుతుంది. గుహనుండి శక్తులు తీసుకొని వచ్చేటప్పుడు పత్యేక పూజలు నిర్వహించి తీసుకొచ్చే దేవత చెలిమలోని నీళ్ల తాగడంవలన అనేక దీర్ఘకాళిక వ్యాధులు నయమవుతాయి, గర్భిని స్త్రీలకు ప్రసవం నొప్పులు వచ్చే సమయంలో ఆనీటిని తాగించినచొ సుఖ ప్రసవం జరుగుతుంది. అనీటిని బండారికలిపి ఇంట్లో జలకం చల్లినచో భార్య భర్తల గొడవలు, అత్తాకోడళ్ల గొడవలు శత్రువుల బాధలు సమస్యలు తొలగిపోతాయి, అలాగే ఇంట్లోనుండి వెళ్లిపోయినవారు తిరిగి ఇల్లుచేరుకుంటారు, మహా జాతరలో పూజలు నిర్వహించి సుంకులు పోసిన విత్తనాలు కలుపుకొని కొత్తపంటలు వేయటం వలన పంటలు బాగా పండి చీడ పీడల బారిన పడకుండా జంతువులు మరియు దొంగల బారిన పడకుండా రక్షి ంచబడతాయి, ఛత్తీస్గడ్, మధ్యప్రదేశ్, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ప్రాంతాలనుండి ఇరప వంశస్థులు అధికసంఖ్యలో కుటుంబ సమేతంగా జాతరకు హాజరు అయ్యి ఇలవేల్పు శక్తులను దర్శనం చేసుకుని ఇలవేల్పు కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము అనీ అన్నారు.

**ఏటూరునాగారం వార్త**

## ఇరిగేషన్ ఏఈ కొలువు సాధించిన పల్లవి కి సన్మానం

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండలంలోని పాపయ్యపల్లి గ్రామానికి చెందిన గాజుల పల్లవి ఇటీవలే ఇరిగేషన్ శాఖలో ఏఈ కొలువు సాధించింది. కాగా.. ప్రస్తుతం ములుగు ఆర్డీఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పల్లవి ఏఈ గా కొలువు సాధించినందుకు వెంకటాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ములుగు ఆర్డీఓ వెంకటేష్ పల్లవి ని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పేదరికంలో పుట్టి కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని, మంచి ఫలితాలకు పేదరికం అడ్డుకాదని వారు అన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బందిలు, తదితరులు పల్లవి ని అభినందించారు.

## మేడారంలో మహ మాంస శుద్ది ప్లాంటర్ ఏర్పాటు,,!!

**దీనిద్వార మాంసం శుద్దిగ మారును,**

**మహబూనగర్ కు చెందిన కాంగ్రేసు సీనియర్ నేత దాత,**

**కూరాకుల ఆంజనేయులు విరాళంగా ఏర్పాటు.**

*తాడ్వాయి ప్రభాతవార్త మే 15*

మేడారంలో గొప్ప మహ మాంస శుద్ది ప్లాంటర్ నేడు శనివారం ఏర్పాటు చేస్తున్నారు. జాతరకు వచ్చేభక్తులు మెరుగైన మాంసాన్ని తినేందుకు మహనేత దాత ముందుకు వచ్చారు. మహబూబ్ నగర్ కు చెందిన కాంగ్రేసుపార్టీ సీనియర్ నాయకుడు కూరాకుల ఆంజనేయులు నేడు మేడారాన్ని సందర్శిస్తున్నారు. దేవతలను దర్శించుకుని అనంతరం ఆ మాంసాహారం ను ప్రారంభిస్తారు. ఈవిషయాన్ని ఆ నేత సహచరులు వెల్లడించారు. గతంలో మేకలు, కోళ్లను కోసెందుకు షడ్డును కూడ ఏర్పాటు చేయించినట్లు వారుతెలిపారు. ఈప్లాంటర్ హౌస్ ఏర్పాటుతొ భక్తులు నాణ్యమైన మాంసాన్ని పొందవచ్చాన్నారు .ఆరోగ్యశాఖ అధికారుల అనుమతులు పొందినట్లు తెలిపారు. విరాళంగా ఆ దాత 12 లక్షలతో దీనిని ఏర్పాటు చేస్తున్నట్లు సూచించారు.కాంగ్రేసు పార్టికి చెందిన ఈదాత ముందడుగు వేసి భక్తులకోసం ఓమంచిపని చేయడం అందరు హర్షిస్తున్నారు



# ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని ఎప్పటికీ మర్చిపోను

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, మే 16, ప్రభాతవార్త

ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని ఎప్పటికీ మర్చిపోను అని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం దుగ్గొండి, నర్సంపేట, నల్లబెల్లి మండలాలలో ఏర్పాటు చేసినటువంటి సంస్థాగత, నిర్మాణ సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అబ్జర్వర్ అమర్ అలీఖాన్, మేడి రవిచంద్ర, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని మర్చిపోను అని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పాలా కాపాడుకుంటానని అన్నారు. నియోజకవర్గంలో రాబోయే కాంగ్రెస్ పార్టీ కమిటీ కమిట్మెంట్‌తో పనిచేసే నాయకత్వాన్ని ప్రోత్సహించండి అని, కాంగ్రెస్ పార్టీయే నా గ్రూపు అని తెలిపారు. సమర్థ నాయకత్వం ద్వారానే పార్టీ బలోపేతం అవుతుందని, ప్రజలకు కార్యకర్తలకు సేవ చేసే నాయకత్వాన్ని ఎంపిక చేయండి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పదవైన, ప్రజా ప్రతినిధి పదవి అయినా పార్టీకి ప్రజలకు సేవ చేయాలని, బాధ్యతగా నిర్వహించే నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్నారు. గ్రూపులు పెట్టవద్దు అని, కష్టపడ్డా కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు. 2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి బ్లాక్ అధ్యక్షులు, మండల, వార్డు, గ్రామ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా



ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా, బ్లాక్, మండల, డివిజన్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం కనిష్క ఫంక్షన్ హాల్‌లో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలన్నారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. గ్రామాల్లో పార్టీ పటిష్టంగా ఉన్నప్పుడే ముందుకు సాగుతుందన్నారు. పది సంవత్సరాల కాలంలో నష్టకష్టాలకు ఓర్చుకొని పార్టీ అధికారంలోకి తీసుకొచ్చినది కార్యకర్తలదే వారికి పార్టీలో మంచి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పిసిసి ఇంచార్జి అలీఖాన్, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి రామ్‌చందర్, పిసిసి మెంబర్ పెండెం రామానంద్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బూంపెల్లి దేవేందర్, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరవు, మాజీ సర్పంచ్‌లు, చుక్క రమేష్, హింగోలి రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

నల్లబెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. సంస్థాగత నిర్మాణంలో భాగంగా పటిష్టమైన ప్రజలకు సేవలందించే కమిటిలను ఎంపిక చేయాలన్నారు. ప్రజా సేవలో బాధ్యతగా కష్టపడి పనిచేసే నాయకులను ప్రోత్సహించాలన్నారు. పార్టీలను మారకుండా దీర్ఘకాలం నుండి కష్టపడి పనిచేసన కార్యకర్తలకు వార్డు, గ్రామ అధ్యక్షులు నియామకంలో పారదర్శకతగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అబ్జర్వర్ అమర్‌ఖాన్, మేడి రవిచంద్ర, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా, బ్లాక్ మండల, డివిజన్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

జనగామ రూరల్, మే 16 ప్రభాతవార్త :

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలనిజిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని గానుగుపహాడ్, అడవికేశ్వాపూర్ గ్రామ పంచాయతీల పరిధిలో పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కాంటా కొరకు బస్తాలలో ధాన్యాన్ని నింపుతున్న తీరును, ధాన్యం కొనుగోలు రిజిస్టర్లను తనిఖీ చేసి, ఓపీఎంఎస్ లో నమోదు చేసే రైతుల ధాన్యం కొనుగోళ్ల వివరాల గురించి కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎప్పటికప్పుడు కొనుగోళ్ల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని, వాటిని సరైన విధంగా నిర్వహించాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. అదే విధంగా ధాన్యాన్ని కేంద్రంలో ఎక్కువ రోజుల వరకు నిల్వ చేయకుండా, తేమ శాతం రాగానే తూకం వేసి మిల్లులకు తరలించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, సజావుగా నిర్వహించాలని, ధాన్యం కొనుగోళ్లలో అవకతవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో వేగంపెంచాలని, కాంటాలో తేడాలు రావొద్దని, ఎటువంటి అలసత్వం వహించరాదని, తాడిపత్రిలు, గోనె సంచులు సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఎం సీఎస్ హాతీరాం, డీసీఎస్ఓ సరస్వతి, డీసీఓ రాజేందర్ రెడ్డి, తహసీల్దార్ హుస్సేన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందజేస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. మైనారిటీ గురుకులాల్లో అడ్మిషన్ల ప్రవేశానికి సంబంధించిన పోస్టర్‌ని కలెక్టర్ తనఛాంబర్ లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ, స్టేషన్ఘన్పూర్ పాఠశాలలో పది ఫలితాల్లో వందశాతం ఫలితాలు సాధించడంపట్ల హర్షం వ్యక్తంచేశారు. జిల్లాలోని మైనార్టీలందరూ నాణ్యమైన విద్యకోసం మైనార్టీ విద్యాసంస్థలల్లో అడ్మిషన్ పొందాలని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి విక్రమ్‌కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ కే. కుమారస్వామి, కళాశాల ప్రిన్సిపాల్ అనిల్‌బాబు, స్టేషన్ఘన్పూర్ ప్రిన్సిపల్ మాధవిలత పాల్గొన్నారు.

# టెంట్ హౌస్ సామాగ్రి వితరణ

బచ్చన్నపేట, మే 16 ప్రభాతవార్త :

హనుమాన్ భక్తులకు టెంట్ హౌస్ సామాగ్రిని ఇమ్మడి చైతన్య జితేందర్‌రెడ్డి అందించారు. మండలంలోని కేసిరెడ్డిపల్లి హనుమాన్ టెంపుల్ లో మాలాధారణ వేసుకున్న భక్తులకి వంటలు వండుకోవడానికి వంట పాత్రలను అందించారు. మన ఊరు మన గుడి అంటూ, దైవ భక్తి చాటుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాపర్తి హరిప్రసాద్, చల్ల అనిల్, ఆలయ కమిటీ సభ్యులు, యాసరేని శ్రీనివాస్, నీల బాపిరాజు, దామెర నాగరాజు, బల్నే శంకరయ్య, కందరపు రాజమోళి, నర్రా అంజిరెడ్డి, జక్కుల నవీన్, వద్దుల అంబాదాసు తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాది రాకుండా జాగ్రత్తలు పాటించాలి

దుగ్గొండి, మే 16, ప్రభాతవార్త



మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జాతీయ డెంగ్యూ వ్యాది నిర్మూళన దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు రాకుండా దోమ తెరలు వాడాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. మన ఇంటి చుట్టు గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంట్లో పాత్రలపైన మూతలు పెట్టుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. మన ప్రాంతాల్లో పగిలిన పెంకులు, సీసాలు, కొబ్బరిచిప్పలు, కొబ్బరిముక్కలు ఉంచుకోవద్దన్నారు. డా. రాకేష్, డా. భరత్‌కుమార్, సిహెచ్‌వో సలోమి, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎంలు సరస్వతి, విజయలక్ష్మి, సునిత, బుజ్జమ్మ, కోమల, సరిత, ఆశా కార్యకర్తలు, సరళ, సునిత తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎండాకాలంలో జాగ్రత్తలు పాటించాలి

దుగ్గొండి, మే 16, ప్రభాతవార్త



రైతులు ఎండాకాలంలో జాగ్రత్తలు పాటించాలని స్థానిక ఎస్ఐ సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రైతులు పంటలు పండించిన అనంతరం మొక్కజొన్న, పత్తి, వరి, ఎండిపోయిన గడ్డిని నిప్పుపెట్టి అంటుపెట్టుకోవడం వల్ల చుట్టుపక్కల రైతుల పంటలు మోటర్లు, పైపులు కాలి బూడిదై పోయి నష్టాలు బాగా జరుగుతున్నవన్నారు. రైతుల పంటలు పూర్తి అయిన తర్వాత ఎండిపోయిన పత్తి, వరి, మొక్కజొన్న సంబంధిత గడ్డిని ఒకచోటును కుప్పగా చేసుకొని ఇతరులకు నష్టం కాకుండా తగులబెట్టుట సమయంలో రైతులు నీరు కాని ఇతర మంటలు ఆర్పడానికి అందుబాటులో ఉండె వలనన్నారు. రైతులు వరి ఎండిపోయిన పంట కాల్చడం ద్వారా చాలా వరకు ఇతర రైతుల ఆస్థి నష్టం జరిగి చాలా కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఎండిపోయిన గడ్డి చొప్ప పత్తిని కుప్పచేసి చదును చేసుకోవాలి తప్పా ఇలాంటి నష్టాలు జరగకుండా చూసుకోవాలన్నారు.

# నూతన వక్స్‌బోర్డు చట్టాన్ని రద్దు చేయాలి

చెన్నారావుపేట, మే 16, ప్రభాతవార్త

కేంద్రం తీసుకొచ్చిన నూతన వక్స్‌బోర్డు చట్టాన్ని రద్దు చేయాలని ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడు మహ్మద్ అయూం అన్నారు. ఈ మేరకు మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామంలో మజీదే మహ్మదీయ మసీదులో ముస్లింలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన వక్స్‌బోర్డు చట్టం రద్దుకై ఈ నెల 18న వరంగల్ పట్టణంలో శాంతియుత జల్సా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే సాయంత్రం 6.30 గంటలకు ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్స్‌లో బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ బహిరంగ సభలో ముఖ్య అతిథిగా సదర్‌ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లాబోర్డు హజ్రత్ మౌలానా ఖాలీద్ సైఫుల్ల రెహమానీ సాహెబ్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫష్ ఇమామ్, మహమ్మద్ ఇజాస్ అన్సారి, సదర్‌సాబ్ పటాన్, యాకుబ్, సయ్యద్, కరీం మహమ్మద్, యాకుబ్, ఫయాజ్‌పాషా, ఖాజాపాషా, అబ్దుల్ రెహాన్‌ఖాన్ పాల్గొన్నారు.






## త్వరితగతిన లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పురోగతి పై సమీక్షా సమావేశం**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

త్వరితగతిన రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయం లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పురోగతి పై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో కమిషనర్ పాల్గొని లబ్ధిదారుల ఎంపిక సమర్థవంతం గా పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలన, ఎంపిక ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలని అనంతరం బ్యాంకు లకు లోన్ పరిశీలన నిమిత్తం పంపించడం జరుగుతుందని అట్టి పరిశీలన తదుపరి కమిటీ ఆధ్వర్యంలో సెలక్షన్ లిస్ట్ తయారుచేసి అట్టి జాబితాను కలెక్టర్ కు మంజూరు కోసం పంపించడం జరుగుతుందని ఇట్టి ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి సూచించిన గడువు లోగా పంపాలని అన్నారు. బల్దియా పరిధి 66 డివిజన్ ల నుండి ఎస్సి ఎస్టి బిసి మైనారిటీ కార్పొరేషన్ లకు సంబంధించి 36 వేల దరఖాస్తులు రావడం జరిగిందని, ఇందులో 30 వేల దరఖాస్తు ల పరిశీలన పూర్తి చేయడం జరిగిందని, మిగతా దరఖాస్తుల ను వెంటనే పూర్తి చేయాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ,నోడల్ అధికారులు ఆలివేలు, రాజేశ్వర్, ఎల్ డి ఏం రాజు డిప్యూటీ కమిషనర్ జి ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి పనుల వద్ద సమావేశంబడి ఈడు పిల్లలని పాఠశాలలో చేర్పించాలి..

**ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్**

*నడికూడ, మే 16,ప్రభాతవార్త*

ప్రజల వద్దకే పాలన అన్నట్లుగా నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఉపాధి హామీ కార్మికుల వద్ద వినూత్న రీతిలో తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారముగా ప్రతి శుక్రవారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశము ఏర్పాటు చేయవలసి ఉన్నది.ఈరోజు శుక్రవారం అయినందున ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ రెండు రోజుల ముందుగానే తల్లిదండ్రులకు సమావేశం యొక్క వివరాలను వాట్సాప్ గ్రూప్ ద్వారా తెలియచేసినప్పటికీ పాఠశాలకు ఎవరు రాకపోవడం వలన వారు ఎక్కడున్నారో తెలుసుకుని ఉపాధి హామీ పని చేస్తున్న దగ్గరకు వెళ్లి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత యూనిఫామ్స్, రాగి జావా, మధ్యాహ్న భోజనం, ఉచిత నోట్ బుక్స్ గురించి తెలియజేశారు. అదే విధంగా మధ్యలో చదువు మానేసినటువంటి వారికి ఓపెన్ ఇంటర్లో గాని, ఓపెన్ టెన్త్ లో కానీ దగ్గరలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చర్లపల్లి లో కానీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపర్తిలో కానీ జైన్ కావాలని సూచించినారు.వయోజనుల కోసం ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస్ కార్యక్రమం గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.




### కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి ని కలిసిన పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల కార్ వెంకటేష్...

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావు కారు వెంకటేష్ మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా కాజీపేట ఏసీపీగా పదవి చేపట్టిన సందర్భంగా తన నివాసానికి వెళ్లి శాలువతో సన్మానించి మర్యాదపూర్వక కలిసినట్లు ఈ సందర్భంగా మీడియాకు వివరించారు. కాజీపేట ఏసీబీ పింగిలి ప్రశాంత్ రెడ్డి మంచి సౌమ్యుడు ముక్కు సూటి మనిషి అని ఈ సందర్భంగా అన్నారు ఆయనను కలవడం ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో రావు కార్ వెంకటేష్ తో పాటు ఆర్థిక శాఖ కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్. తదితరులు పాల్గొన్నారు....




## మే 20న లేబర్ కోడ్ లు రద్దు చేయాలని నిరసనలు

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

జూలై 9న జాతీయ సమ్మె సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ కార్మిక సంఘాలు జూలై 9న అఖిల భారత సమ్మెకు పిలుపునిచ్చాయని సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ కోరారు. శుక్రవారం కాజీపేట ఇంపీరియల్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో విస్తృతస్థాయి సమావేశం జరిగింది..ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాగుల రమేష్ మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు సమావేశమై దేశంలోని పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, మే 20, 2025న జరగాల్సిన అఖిల భారత సార్వత్రిక సమ్మెను వాయిదా వేయాలని నిర్ణయించారనీ, దేశం ఇంత తీవ్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నప్పటికీ, భారత ప్రభుత్వం కార్మిక కోడ్ల అమలును దూకుడుగా ముందుకు తీసుకెళ్తోందని, పని గంటలను పెంచుతోందని మరియు ట్రేడ్ యూనియన్ హక్కులను కాలరాస్తోందని రాగుల రమేష్ తీవ్రమైన అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు.. మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జూలై 9, 2025న అఖిల భారత సార్వత్రిక సమ్మెను నిర్వహించాలని జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని ఆయన తెలిపారు, దీనిని కార్మికులు యజమానులు గ్రహించాలని కోరారు..మే 20న పనిప్రదేశాలలో, జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాలు చేస్తామని ఆయన తెలిపారు.సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని సహజవానులను బడా పెట్టుబడిదారులకు అప్పగించే ఆలోచనలు విరమించుకోవాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను క్రమబద్ధీకరించాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోడ్ లను రాష్ట్ర ప్రభుత్వం అనధికారికంగా అమలు చేస్తుందని తక్షణమే అలాంటి చర్యలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు 8 గంటలకు పనికి బదులు 12 గంటలు తక్కువ వేతనాలతో ఈఎస్ఐ పిఎఫ్ లేకుండా కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని గౌరవ వేతనం పేరుతో స్కీం వర్కర్లకు తక్కువ వేతనాలు ఇస్తూ ఉన్నారని ఆయన మండిపడ్డారు పోరాటాలు చేస్తుంటే సమస్యలను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పోలీసు నిర్బంధం ద్వారా పోరాటాలను అణిచివేస్తుందని ఇది సరికాదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ యొక్క విస్తృత సమావేశానికి ఇమ్మడి సాగర్ అధ్యక్షత వహించారు. సిఐటియు కాజీపేట మండల కార్యదర్శి కారు ఉపేందర్ శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఎన్ రజిత, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓ సాంబయ్య, సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరకిల వెంకటేశ్వర్లు, మంద భాస్కర్, సుధాకర్, ప్రకాష్, వెంకన్న రామంచ సారంగపాణి గడ్డం అశోక్తదితరులు పాల్గొన్నారు.



## మరో వివాదంలో కొండా సురేఖ

**మంత్రులు డబ్బులు తీసుకుని పనిచేస్తారని వీడియో వైరల్**

**తన మాటల్ని బి ఆర్ ఎస్ సోషల్ మీడియా వక్రీకరించిందని ఫైర్**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

గత కొంతకాలంగా వివాదాల సుడిగుండంలో చిక్కుకుంటున్న కొండ సురేఖ మరోసారి వివాదంలో చుక్కుకున్నారు.. గురువారం వరంగల్ లోని ఒక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నేను కూడా ఒక మంత్రినినని మిగతా మంత్రులు కూడా డబ్బులు తీసుకొని పనులు చేయడం ఫైళ్లపై సంతకాలు చేయడం సర్వసాధారణమని మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీంతో మంత్రి కొండా సురేఖ శుక్రవారం ప్రత్యేకంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తన మాటలను బిఆర్ఎస్ సోషల్ మీడియా వక్రీకరించిందని ఆగ్రహం వ్యక్తం చేసింది.. తాను ఇప్పటి ప్రభుత్వ మంత్రులపై కామెంట్ చేయలేదని గత ప్రభుత్వంలో ఉన్న మంత్రులు కమిషన్లు తీసుకుని పనులు చేశారని మిషన్ కాకతీయ నుండి మొదలు కాళేశ్వరం ప్రాజెక్టు వరకు కోట్ల కమిషన్లు తీసుకుని పనులు చేశారని అన్నానని తన మాటల్ని బిఆర్ఎస్ సోషల్ మీడియా ఎడిటింగ్ చేసి సోషల్ మీడియాలో పెట్టారని దీనిపై సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. అయితే తన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో దిగులుతో వరంగల్ నగరంలోని ముందుగా షెడ్యూల్ చేసిన అధికారిక కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు.



## ఫార్మర్ రిజిస్ట్రీ కోసం అధికారులను సంప్రదించండి

**నడికూడ వ్యవసాయ అధికారిజైసింగ్**

*నడికూడ, మే 16,ప్రభాతవా*

క్రేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ అనే కార్యక్రమం ద్వారా పట్టాదారు పాస్ పుస్తకం ఉన్నటువంటి ప్రతి ఒక్క రైతుని ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్లో నమోదు చేసి ప్రతి రైతుకు 11 అంకెల ఫార్మర్ ఐడిని కేటాయించడం జరుగుతుందని నడికూడ వ్యవసాయ అధికారి జైసింగ్ తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్నటువంటి రైతులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం నుంచి రైతులకు వచ్చేటటువంటి ప్రభుత్వ రాయితీలు అయినటువంటి పంటల బీమా,పిఎం కిసాన్ వంటి పథకాలు వర్తించబడుతాయని కావున పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉన్న రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర మీ యొక్క ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుని 11 అంకెల ఐడిని పొందాలన్నారుఈ యొక్క ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకొనుట కొరకు పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు,ఆధార్ కార్డుకి అనుసంధానించబడినటువంటి (లింక్ అయినా)మొబైల్ నెంబర్, ఈ వివరాలతో వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గరికి రైతు స్వయంగా తీసుకొని తీసుకురావాల్సి ఉంటుందన్నారు.నడికూడ మండల ఏఈఓల వివరాలు:రి. ప్రదీప్నడికుడా క్లస్టర్9505333215లీ. రామకృష్ణ చర్లపల్లి8187023606 క్లస్టర్ రి.ప్రశాంత్ రాయపర్తి9652528747 క్లస్టర్ రీ. చికితధర్మారం క్లస్టర్7661851232

## బస్సు కొనుగోలు కు ఆర్థిక సహాయం

*భీమదేవరపల్లి మే 15 ప్రభాతవార్త:*

భీమదేవరపల్లి భరతమాత మండల సమైక్య మహిళా సంఘం కు బస్సు కొనుగోలుపై ఆర్థిక సహాయం అందింది. శుక్రవారం రోజున భరతమాత మండల సమైక్య సంఘం ఆర్టీసీ బస్సు కొనుగోలు కోసం ప్రభుత్వం సిఐఎఫ్ రూపంలో 30 లక్షల రూపాయలు మండల సమైక్య ఆరు లక్షల రూపాయల కలుపుకొని 36 లక్షల రూపాయలతో బస్సు కొనుగోలుపై ఎస్బిఐ బ్యాంకు నుండి టీ జి ఎస్ ఆర్ టి సి ఖాతాకు బస్సు కోసం ట్రాన్స్ఫర్ చేయడం జరిగిందని ధ్రువీకరణ పత్రం బ్యాంకు మేనేజర్ నాగరాజ్ చేతుల మీదుగా సంఘ సభ్యులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం దేవానంద్ మండల సమైక్య అధ్యక్షురాలు ఎండి షబానా కార్యదర్శి రజిత కోశాధికారి హైమావతి మండల సమైక్య అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు

# జనగామ వార్త

## బిజెపి పార్టీ మండల నూతన కమిటీ ఎన్నిక

*రఘునాథపల్లి, మే 16 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలంలో బిజెపి పార్టీ నూతన కమిటీని పార్టీ జిల్లా అధ్యక్షుడు రమేష్ ఆదేశానుసారం శుక్రవారం బిజెపి మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్ ఆధ్వర్యంలో 46మందితో బిజెపి మండల నూతన కమిటీ ఎన్నుకోగా బిజెపి మండల అధ్యక్షుడిగా పుప్పాల వేణు కుమార్ ఎన్నిక కాగా, పార్టీ ఉపాధ్యక్షులుగా సల్ల వాసుదేవ రెడ్డి, ధైతాల రంజిత్ కుమార్, గాదె ఉపేందర్, నీలారపు వనేష్, ప్రధాన కార్యదర్శులుగా ఉడుత రంజిత్ యాదవ్, తుమ్మలపల్లి సోమేశ్వర్, కార్యదర్శులుగా బానోత్ చందర్ నాయక్, ధైద వసంత్, పెసరు సరిత, కాసర్ల స్వరూప, కోశాధికారిగా చిలుపూరి వాణి, 24మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## పాఠ్యపుస్తకాల గోదాం ఆకస్మిక తనిఖీచేసిన అడిషనల్ డైరెక్టర్

*జనగామ టౌన్, మే 16 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని వీవర్స్ కాలనీలో జాతీయ పాఠ్యపుస్తకాల గోదాంను రాష్ట్ర వయోజన విద్య అదనపు సంచాలకులు (అడల్ట్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్) జి.ఉషారాణి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా పాఠ్యపుస్తకాల పంపిణీ, ఇతర అంశాలపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇప్పటివరకు జిల్లాకు 82శాతం పుస్తకాలు చేరుకోగా, జిల్లాలో గల తొమ్మిది మండలాలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠ్యపుస్తకాల పంపిణీ, గోదాంలో నిల్వచేసే అంశాలపై తగు సూచనలు చేశారు. ఆమె వెంట జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న, ప్లానింగ్ అధికారి తోట రాజు, పాఠ్యపుస్తకాల మేనేజర్ సంపత్ , వయోజన విద్య జిల్లా అధికారి విజయ్ కుమార్, కేశవరావులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సమావేశ ప్రాంగణం ప్రారంభించిన సీపీ

*జనగామ టౌన్, మే 16 ప్రభాతవార్త :*



జనగామ ఏసీపీ కార్యాలయం ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన వెస్ట్ జోన్ పోలీస్ అధికారుల సమావేశ ప్రాంగణంను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ప్రాంగణం ఆవరణలో మొక్కలను నాటారు. డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ చైతన్య నితిన్ , ఏసీపీ భీంశర్మ, నర్సయ్య, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్ఐలు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## యుద్ధం ఆపాలి.. ఉగ్రవాదులను తుదముట్టించాలి

### - మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి

*రఘునాథపల్లి, మే 16 ప్రభాతవార్త :*

భారత్, పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధం ఇకనైనా ఆపాలని, సామాన్య ప్రజల ప్రాణాలను హరించే పాకిస్తాన్ ఉగ్రవాదులను తుద ముట్టించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కంచనపల్లిలో గల కురుమ సంఘం భవనంలో సిపిఐ పార్టీ నాయకులు నాల్కపల్లి దావీద్, ఊడుగుల జయమ్మ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సిపిఐ పార్టీ మండల నాల్గవమహాసభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిహెచ్ రాజారెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు ఆది సాయన్న, పాతూరి సుగుణమ్మ, ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూభారతదేశంలోని పర్యాటక ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్లోని పహాల్గం లో పర్యటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిని ఆయన ఖండించారు. దేశంలో సామాన్య ప్రజలపై మరణ హోమం సృష్టిస్తున్న ఉగ్రవా దులను కఠినంగా శిక్షించాలని అందుకు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలియజేశారు. భారత ప్రభుత్వం యుద్ధం ఆపి సామాన్య ప్రజల ప్రాణాలను రక్షించాలని అయన కోరారు. అనంతరం బూమల్ల సుధాకర్ ఆధ్వర్య లో 20కుటుంబాలు సిపిఐ పార్టీలో చేరగా వారికీ సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తదనంతరం వీరంతా కలిసి గ్రామంలో ఏర్పాటు చేసిన సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి, పార్టీ నాయకులు మడి కంటి సోమయ్య, ముప్పిడి ఎల్లయ్య, పసుల దానియల్, కందుకూరి మల్లేష్, బిర్రు నాగేష్, జెనిగల అంజయ్య, జూకంటి రామచంద్రయ్య, అబ్బయ్య, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌టీఐ - గ్రామసభలపై పంచాయతీకార్యదర్శులకు శిక్షణ

*జనగామ, మే 16 ప్రభాతవార్త :*



భారత ప్రభుత్వం పరిపాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం (డీఎఆర్‌పీజీ), సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహకారంతో డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ ఏర్పాటు చేసిన సమాచార హక్కు, గ్రామసభ కోసం సామర్థ్య నిర్మాణంపై కేంద్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ భాగస్వామ్యంతో జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో 35మంది పంచాయతీ కార్యదర్శులకు రెండురోజుల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ స్థాయిలో పారదర్శకతను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం-2005, పంచాయతీ కార్యదర్శి పాత్ర, గ్రామ సభ సమాచార హక్కు వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. అలాగే, ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలన ప్రాముఖ్యత, మహిళా గ్రామ సభలు, గ్రామ సభ నిర్వహణలో పంచాయతీ కార్యదర్శి పాత్ర, వివిధ శాఖలు, స్వయం సహాయక బృందాలు, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకోవడానికి అవసరమైన వ్యూహాలపై చర్చించారు. పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు, సవాళ్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డీపీవో స్వరూప, ఎస్‌బీఎం డీసీ కర్ణాకర్ , ఎంపీవో ప్రకాశ్ మాస్టర్ ట్రైనర్‌లు, జనగామ జిల్లాకు చెందిన 35 మంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ధాన్యం మిల్లులకు త్వరగా చేరేలా చూడాలి

*బచ్చన్నపేట, మే 16 ప్రభాతవార్త :*



ధ్యానం మిల్లులకు తొందరగా చేరేలా చూడాలి అని బచ్చన్నపేట తహసీల్దార్ ఎన్.టి ప్రకాష్ రావు అన్నారు. మండలంలో బసిరెడ్డిపల్లి, కొడవటూరు, ఆలింపూర్, రామచంద్రపురం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ ఎన్.టి ప్రకాష్‌రావు సందర్శించి పరిశిలించారు. సకాలంలో లోడింగ్ జరిగి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లు లకు పంపేలా సిబ్బందిని, లారిల కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది జరగకుండా చూడాలని తహసిల్దార్ ఆదేశించారు.

## జిల్లాస్థాయిలో లోకల్ లెవల్ కమిటీ సమావేశం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



నేషనల్ ట్రస్ట్ చట్టం-1999 ప్రకారం దివ్యాంగుల కోసం లీగల్ గార్డియన్‌షిప్ పొందుటకు దరఖాస్తు చేసిన వారి అభ్యర్థనలను పరిశీలించేందుకు జిల్లా స్థాయిలో ఏర్పాటయిన లోకల్ లెవల్ కమిటీ (ఎల్ఎల్‌సి) సమావేశం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధ్యక్షతన శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో దరఖాస్తుదారుల వినతులు వారి ఆధారపత్రాలను సమగ్రంగా పరిశీలించి, నేషనల్ ట్రస్ట్ చట్టం విధానాల ప్రకారం తగిన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన కార్యక్రమాల క్రమంలో, నేషనల్ ట్రస్ట్ చట్టం ప్రకారం సంరక్షక నియామకం ద్వారా వారు మరింత న్యాయసమ్మతమైన రక్షణ పొందగలుగుతారన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి డి.ఫ్లోరెన్స్, దివ్యాంగుల సంఘం ప్రతినిధి బిట్ల గణేష్, మల్లికాంబ మనోవికాస కేంద్రం జనరల్ సెక్రటరీ రామలీల పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్

*బచ్చన్నపేట, మే 16 ప్రభాతవార్త :*

పేదింటి పెళ్లికి పెద్దన్నలా ఆర్థికసాయం కోడూరు శివకుమార్ గౌడ్ అందించారు. బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన పట్నం శెట్టి కుమారస్వామి - రేణుక దంపతుల కూతురు భార్గవి- సోమరాజు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా రూ.5వేలు ఆర్థికసాయం కోడూరు శివకుమార్ గౌడ్ ఆర్థిక సాయం అందించారు. ఈసందర్భంగా వారు శివకుమార్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమలో కోపురపు సిద్ధారెడ్డి ఉమ్మంతల మల్లారెడ్డి, తేలు శ్రీనివాస్, దశరథ, ఏంటే ప్రభాకర్, పట్నం శెట్టి భద్రయ్య, ఏనుగుల రమేష్ పట్నం శెట్టి సిద్ధిరాజ తదితరులు పాల్గొన్నారు.



# తొలకరికి ముందే కరువు పనులకు శ్రీకారం చుట్టిన రైతాంగం

నర్సంపేట, మే 16, ప్రభాతవార్త

తొలకరి జల్లులు పలకరించక ముందే డివిజన్‌లోని రైతాంగం ముందస్తుగా వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం మే మాసంలో ఎండలు దంచికొడుతున్నప్పటికి రైతులు ఎండలను లెక్కచేయకుండా గతంలో ఎన్నడు లేని విధంగా నెల రోజుల ముందు నుంచే నర్సంపేట డివిజన్ రైతాంగం వ్యవసాయ పనుల్లో నిమగ్నం అయ్యారు. ప్రతి సంవత్సరం మే చివరి వారం జూన్ మొదటి వారంలో నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించి వర్షాలు కురిసే సమయంలో కరువు పనులకు శ్రీకారం చుట్టగా ఈ సంవత్సరం ముందస్తుగానే మేల్కొని ముమ్మరంగా పనులు చేపడుతున్నారు. మే మొదటి వారం నుంచే రైతులు మిర్చి తోటలను ద్వంసం చేసి వేరుశనగ పంటలను వ్యవసాయ బావుల క్రింద సాగు చేశారు. అదేవిధంగా ఖరీఫ్‌లో ఒకటి రెండు వర్షాలు పడిన తర్వాత భూములను చదును చేసి పత్తి పంటకు విత్తనాలు విత్తేవారు అలాంటిది ఒక పక్క ఎండలు దంచికొడుతుండగానే మరోపక్క వేసవి దుక్కులను చేసి భూముల్లో కట్టలు చేసి పసుపు దిక్కలు పత్తి గింజలను నాటుతున్నారు.



మరికొంత మంది రైతులు నీటి వసతులు ఉన్న వ్యవసాయ బావులు, బోరుబావుల క్రింద వేరుశనగ పంటలు సాగు చేశారు. ఇంకా రబీ సీజన్‌లో వేసవి వరిపంట కోయకముందే ఖరీఫ్ పనులకు తొందరపడుతున్నారు. రబిలో వేసిన పంటలన్ని పూర్తయి దుక్కులు చదును చేసే క్రమంలో వ్యవసాయ అధికారులు గ్రామాలు తిరిగి సదస్సులు పెడుతూ రైతులకు పలు సూచనలు ఇవ్వాల్సి ఉండగా రైతులు మాత్రం అవేమి పట్టించుకోకుండా పనులకు శ్రీకారం చుట్టారు. డివిజన్‌లో ప్రధానంగా వరి, పత్తి, వేరుశనగ, మొక్కజొన్న, మిర్చి పంటలతో పాటు కొంత మేర పసుపు పంటను కూడా సాగు చేస్తుంటారు. వ్యవసాయ అధికారుల లెక్కల ప్రకారం సుమారు రెండు లక్షల ఎకరాల్లో వ్యవసాయ పంటలను సాగు చేస్తుంటారు. ఇదిలా ఉంటే ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే నర్సంపేట రైతాంగం వ్యవసాయ పనుల్లో ముందు భాగంలో ఉంటుంది. ప్రస్తుతం ప్రభుత్వం విత్తనాల అమ్మకానికి ఆదేశాలు జారీ చేయకు ముందే రైతులు తమ భూముల్లో విత్తనాలను నాటుతున్నారు. ఏదేమైనప్పటికి గతంలో కంటే రైతులు భిన్నంగా ఆలోచిస్తూ వ్యవసాయ పనులకు ముందస్తుగానే మొగ్గు చూపుతున్నారు. ప్రకృతి వైపరిత్యాలు, చీడపీడలు తెగుళ్లతో ఎంతో నష్టపోతున్న రైతాంగం కనీసం వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకోకుండానే ముందస్తుగా పనులకు శ్రీకారం చుట్టడం సరికాదనే వాదనలు వినిపిస్తున్నాయి. వర్షాలు ప్రారంభమై రెండు తడువలు భూమి నానిన తర్వాతనే దుక్కులు దున్ని పంటలు సాగుచేస్తే మేలని వ్యవసాయ అధికారులు చెబుతున్నప్పటికి రైతులు మాత్రం ఉరుకులు పరుగుల మీద కరీఫ్ వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం

ఖానాపురం, మే 16, ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం కార్యక్రమం జరిగింది, ర్యాలీ మరియు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆఫీసర్ డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 16 తేదీన జాతీయ డెంగ్యూ దినోత్సవంగా పాటిస్తారన్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం డెంగ్యూ కేసుల సంఖ్య పెరుగుతున్నందున ఈ ఆరోగ్య దినోత్సవం రోజున డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన పెంచడం, దోమలను నివారించడం మరియు అనారోగ్య సమస్యల పట్ల అవగాహన కల్పించడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుందన్నారు. డెంగ్యూ జ్వరం వ్యాప్తిని నియంత్రించడంలో డెంగ్యూ లక్షణాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ఈరోజు ఒక




ప్రత్యేకత అని తెలిపారు. పెరుగుతున్న డెంగ్యూ జ్వరాలపై భారత ప్రభుత్వం ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ జాతీయ డెంగ్యూ దినోత్సవం ప్రారంభించిందన్నారు. ఈ ప్రతి సంవత్సరం ప్రజలకు డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన కల్పించడం మరియు డెంగ్యూ చికిత్స త్వరగా పొందేలా ప్రోత్సహించడం దోమల నివారణ చర్యలు చేపట్టడం లక్ష్యంగా పెట్టుకొని అవగాహన కార్యక్రమాలు ప్రతి ఏటా చేస్తారని తెలపారు. డెంగ్యూ వ్యాధి వైరస్ వల్ల వస్తుందని ఇది దోమలు కుట్టడం ద్వారా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, లీలా సబ్ యూనిట్ ఆఫీసర్ నంద, హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, దేవిక నర్సింగ్ ఆఫీసర్స్ చిన్ని, సబితా ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాస చారి, హెల్త్ అసిస్టెంట్స్ గొడిశాల భాస్కర్, బద్రు నాయక్, సునీత, జ్యోతి, మేరీ, రజిత, భార్గవి, ఆశాలు విజయ, సంధ్య, సబిత, రఫీనా, సునీత, శాంత, భవాని, శారద తదితరులు పాల్గొన్నారు.

# మహిళల హక్కుల చట్టాలపై అవగాహన కార్యక్రమం

నెక్కొండ,మే 16, ప్రభాతవార్త

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో సఖి సెంటర్ సేవలు, మహిళల హక్కుల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నెక్కొండ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో విఓ మహాసభ మీటింగ్ నందు మహిళా సంఘాల సభ్యులతో మరియు ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్నటువంటి గ్రామ సభ్యులతో సఖి వరంగల్ వారు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సఖి సెంటర్ కేస్ వర్కర్స్ తిరుమల, స్వప్న మాట్లాడుతూ మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో సఖి సెంటర్ పనిచేస్తాయని, మహిళలకు మరియు పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ మరియు భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయం తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని మరియు అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని




మహిళలు మహిళ హెల్ప్‌లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే వృద్దులకి సమస్య ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 14567కి, పిల్లలకు సమస్యలు ఎదురైతే 1098కి ఫోన్ చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ శారద, విఓఏ సదానంద చారి, ఫీల్డ్ అసిస్టెంట్ కుమారస్వామి, మహిళా సంఘం సభ్యులు, ఉపాధి హామీ పథకానికి వచ్చిన గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

# కర్టసి డే శుభాకాంక్షలు తెలిపిన డిపో మేనేజర్

నర్సంపేట, మే 16, ప్రభాతవార్త



ఆర్టీసీ నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆధ్వర్యంలో శుక్రవారం బస్టాండ్ యందు ప్రయాణికులకు గులాబీ పుష్పాలు అందించి బస్సులో రెగ్యులర్‌గా ప్రయాణం చేసే నర్సంపేటకి చెందిన చల్ల సోమనర్సయ్య కమలాపురంకి చెందిన ముత్తినేని శ్రీలతను శాలువాలతో సన్మానం చేసి మర్యాద పూర్వక రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డిపో ఉద్యోగులకు గేట్ మీటింగ్ ద్వారా ప్రయాణికులను చిరునవ్వుతో పలకరించి మర్యాదపూర్వకంగా ఉండాలని తెలియజేశారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన కండక్టర్ యాదగిరిని శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డెంగ్యూ మహమ్మారిని నిర్లక్ష్యం చేయవద్దు

చెన్నారావుపేట, మే 16, ప్రభాతవార్త




ప్రాణాంతకమైన డెంగ్యూ మహమ్మారిని ప్రజలు నిర్లక్ష్యం చేయవద్దని వైద్యధికారిని డా. సరోజ అన్నారు. జాతీయ డెంగ్యూ వ్యాది నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. సిబ్బంది ప్లేకార్డులు చేబూని నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పాఠశాల పరిశుభ్రత పాటించడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరు వ్యాది నిర్మూళనకు కృషి చేయాలన్నారు. వ్యాదిని ప్రాథమిక దశలోనే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వర్షాకాలంలో ఈ వ్యాది ప్రభలే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో భద్రయ్య, హెల్త్ సూపర్‌వైజర్లు రామ్యేల్, కీర్య, ప్రేమలత, నర్సింగ్ ఆఫీసర్లు ఎస్తేరు. ప్రేమలత, ఫార్మసిస్టు లీలారాణి, సిబ్బంది, సురేందర్, లింగమూర్తి, తార్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జల్లిలో హనుమాన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం

చెన్నారావుపేట, మే 16, ప్రభాతవార్త



మండలంలోని జల్లి గ్రామంలో శుక్రవారం హనుమాన్ భక్తులకు మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఏడాది పలువురు భక్తులు హనుమాన్ మాలాదారణ దరించారు. కాగా అమీనాబాద్ సొసైటి డైరెక్టర్ భూక్య హుస్సేన్‌నాయక్, దొంతరబోయిన కొమ్మాలు, ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్‌ల ఆధ్వర్యంలో స్వాములకు అన్నదానం చేపట్టారు. ముందుగా స్వాములంతా ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ పాటలు, కీర్తనలు ఆలపించారు. అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు నూనె తిలక్, వెంకటేశ్వర్లు, సురేష్, సాత్విక్, కొంకుల రామ్‌చరణ్, బిట్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నియంత్రణకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి బి.రవిరాథోడ్**

మహబూబాబాద్ బ్యూరో, మే16 (ప్రభాతవార్త):



మానవప్రేరేపిత వ్యాధి, దోమల వ్యాప్తి వలన వచ్చే డెంగ్యూ నియంత్రణకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవిరాథోడ్ అన్నారు. జాతీయ డెంగ్యూనివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి నుండి నెహ్రూసెంటర్ వరకు నిర్వహించే అవగాహన ర్యాలిని జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్,తో కలిసి పచ్చజెండాను ఊపి ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. డెంగ్యూ మానవ ప్రేరిపిత వ్యాధి, దోమల వృద్ధికి అనుకూలమైన పరిస్థితులను మానవులే సృష్టిస్తున్నారని, డెంగ్యూ వ్యాధి ప్రజారోగ్యానికి పెను సమస్యగా మారిందని అందుకు ప్రజలు, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా కృషి చేస్తేనే నియంత్రించడం సాధ్యమం అవుతుందన్నారు. ఇంటిపరిసరాలలో టైర్లు, కొబ్బరి బొండాలు, చిప్పలు, కూలర్లు, తదితర వాటిలలో నీరునిలవలతో దోమలు వ్యాప్తి చెందుతాయని, నీటినిలువలు లేకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమతెరలను వాడాలని, ఇంటి పరిసరాలలో దోమలు వృద్ధిచెందకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యసిబ్బందితో సహకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండింట్ డాక్టర్ శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సదీర్‌రెడ్డి, డాక్టర్ శ్రవణ్, ఆర్ఎంఒలు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ హర్షవర్ధన్, జిల్లా డిప్యూటి మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఇన్‌చార్జి డిపిహెచ్ఎన్ఓ సక్కుబాయి, ఆరోగ్య విద్యాబోధకులు కెవి రాజు, పురుషోత్తమ్, సబ్‌యూనిట్ ఆఫీసర్ గోపిచంద్, శ్రీరామ్, ఎంపిహెచ్ఈఓ వొలిలిశెట్టి రామకృష్ణ, కెఎల్ఎన్ స్వామి, హెల్త్‌అసిస్టెంట్ సత్యనారాయణ, కృష్ణ, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మహబూబాబాద్ సిబ్బంది, టిహబ్, పాలియేటివ్‌కేర్, డివిసి మేనేజర్ విఘ్నేశ్వర్, సిబ్బంది, తదితరులున్నారు.

## తిరంగా యాత్రను విజయవంతం చేయాలి

చిట్యాల, మే 16, (ప్రభాతవార్త

ఆపరేషన్ సింధూరం విజయ నేపథ్యంలో బిజెపి పార్టీ నిర్వహిస్తున్న తిరంగా యాత్రను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి చికిలం మెట్ల అశోక్ పిలుపునిచ్చారు. త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా, మన ఐక్యత చాటడానికి నేడు సాయంత్రం 5 గంటలకు హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద తిరంగా యాత్రను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. సైనికం పోరాట పటిమను కీర్తిస్తూ, దేశంపై ప్రేమను చాటుతూ ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## శ్రీవేణి మృతి పట్ల సంతాపం

చిట్యాల, మే 16, (ప్రభాతవార్త

చిట్యాల పట్టణ ఐద్వా మాజీ అధ్యక్షురాలు శ్రీవేణి మృతి పట్ల ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్టా సరోజ సంతాపం వ్యక్తం చేశారు. శ్రీవేణి రెండు రోజుల క్రితం అనారోగ్యంతో హైదరాబాదులోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ఆమె మృతి ఐద్వా సంఘానికి తీరనిలోటని అన్నారు. ఆమె అంత్యక్రియలు శనివారం చిట్యాల పట్టణంలో జరుగుతాయని తెలిపారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

నకిరేకల్ (ప్రభాతవార్త .మే 16

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 20 వ వార్డుకు చెందిన చౌగోని సుజాతవేణుల కుమారుడు చౌగోని ఆది అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి మనోధైర్యాన్ని చెప్పి ఆది మృతదేహానికి నివాళులర్పించిన నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజితశ్రీనివాస్ గౌడ్ మరియు కౌన్సిలర్ చౌగోని రాములమ్మ సైదులు మరియు గీత కార్మిక సహకార సంఘం అధ్యక్షులు కొండ వెంకన్న గౌడ్ మరియు ఉపాధ్యక్షులు చౌగోని వెంకన్న గౌడ్ కార్యవర్గ సభ్యులు చౌగోని నాగయ్య గౌడ్ , తండు వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# జాతీయ డెంగ్యూ దినోత్సవ అవగాహన ర్యాలీ



మునుగోడు మే 16 (ప్రభాత వార్త

జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ నర్మద ఆధ్వర్యంలో శుక్రవారం డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "డెంగ్యూ నివారణే ప్రాణాల రక్షణకు మార్గం. ప్రజల్లో జాగ్రత్తలు, అవగాహన పెంపొందించడమే మా లక్ష ్యం" అని తెలిపారు. ర్యాలీ అనంతరం ఆమె మాట్లాడుతూ, నేటి నుండి వారం రోజుల పాటు మునుగోడు ఆరోగ్య కేంద్రం, ఉపకేంద్రాలలో డెంగ్యూ వారోత్సవాలు నిర్వహించబడతాయని చెప్పారు. దోమల ద్వారా వ్యాపించే జబ్బులపై ప్రజలకు సమాచారాన్ని అందించేందుకు పలు కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గట్టుప్పలలో టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ

గట్టుప్పల్ (ప్రభాతవార్త



ఈ రోజు ఘట్టుప్పల మండల కేంద్రంలో టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మండల కోశాధికారి ఖమ్మం నర్సిమ్మా అధ్యక్షత వహించారు. సభ్యత్వ కార్డులను పార్టీ కార్యకర్తలకు అందచేయడం జరిగింది.కార్యక్రమంలో మండల కార్యదర్శి లీడీ పాషా, ఎర్ర యాదయ్య, దుబ్బాక యాదయ్య, దుబ్బాక లింగయ్య, ఖమ్మం రాములు, వడ్డెపేలి సైదులు, వడ్డెపేలి శంకర్ పాల్గొన్నారు.సభ్యత్వాన్ని పెంపొందించడమే లక్ష ్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు.

## ప్రభుత్వ భూమికి రక్షణ కల్పించాలి కొనసాగుతున్న గ్రామస్తుల రిలే నిరాహార దీక్షలు

గట్టుప్పల్,16మే,(ప్రభాతవార్త:

వెల్మకన్నె గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని, భూమిని ఆక్రమణదారులనుండి రక్షించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం మూడవరోజు కొనసాగించారు.గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమి మొత్తం 6 ఎకరాలు ఆక్రమణకు గురవుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి భూమి ఆక్రమణకు గురికాకుండా రక్షణ కల్పించాలని,తగిన న్యాయం చేయాలని కోరారు.ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు జోక్యం చేసుకోవాలని వారు కోరుతున్నారు.

## శేఖర్ కు మాతృవియోగం

కట్టంగూర్, మే 16, (ప్రభాతవార్త

కట్టంగూర్‌కు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు ముక్కాముల శేఖర్ యాదవ్ మాతృమూర్తి గంగమ్మ శుక్రవారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందారు. గంగమ్మ గురువారం రాత్రి ఆకస్మికంగా అస్వస్థతకు గురికావడంతో నల్లగొండ పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ తెల్లవారు జామున మృతి చెందారు. మృతిరాలు గంగమ్మకు భర్త లచ్చయ్యతో పాటు నలుగురు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె భర్త టిపిసిసి డెలిగేట్,మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ, చిన్న కుమారుడు శేఖర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేస్తున్నారు. మరో కుమారుడు రమేష్ విదేశాల్లో ఉండటంతో అంత్యక్రియలను ఆదివారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. మృతదేహాన్ని వివిధ పార్టీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

జయశంకర్ వార్త

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం

**ఎంఈఓ కోడెపాక రఘుపతి**

చిట్యాల, మే 16 (ప్రభాతవార్త:



విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమవు తుందని ఎంఈఓ కోడెపాక రఘుపతి స్పష్టం చేశారు. ఈ మేర కు శుక్రవారం మండల కేంద్రంలో ని హై స్కూల్ ఆధ్వర్యంలో బడిబాట, ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా పేరెంట్ టీచర్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను గుర్తించి , పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, ప్రతి పౌరుడు అభివృద్ధి పదంలో పయనించాలని పిలుపునిచ్చారు. ఉల్లాస్ కార్యక్రమం ద్వారా 15 ఏళ్ల పైబడినవారు ప్రాథమిక విద్య, వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బైరం కల్పన, మహిళా సంఘం నాయకురాళ్ళు, అంగ న్ వాడి టీచర్లు కోమల, చందర్, భాగ్యలక్ష్మి ్మ, ఉపాధ్యాయులు బండారి సదయ్య, గో పగాని భాస్కర్, బొమ్మ రాజమోళి, విద్యార్థు లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కెటికె1 సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, మే 16, (ప్రభాతవార్త



కెటికె 1 ఇంక్లైన్లో అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియా లోని కేటీకే వన్ ఇంక్లైన్లో ఫిట్ సెక్రటరీ సదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్లో బ్రాంచ్ కార్యదర్శి రమేష్ కార్మిక సమస్యలను అడిగి తెలుసుకుని గేట్ మీటింగ్లో పాల్గొని మాట్లాడారు. కేటీకే1లో ఉన్న కార్మిక సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యాన్ని కోరారు. ఈనెల 20న జరగవలసిన సార్వత్రిక సమ్మె వాయిదా పడిందని సమ్మె గురించి కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గంగసర్రవు శ్రీనివాస్, గురిజ పెల్లి సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ పిట్ అహ్మద్ ఖాన్, రిలే షిఫ్ట్ ఇన్చార్జెస్ సాంబశివ రావు, భూక్యా దేవ, శ్రీనివాస్, వసంత్ ,టెంపుల్ కమిటీ,సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ, బ్రాంచ్ నాయకులు ఏఐటీయూసీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మె వాయిదా

భూపాలపల్లి, మే 16, (ప్రభాతవార్త

దేశంలోని కార్మిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న జరపతలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను వాయిదా వేయడం జరిగిందని ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ రాజేందర్ తెలిపారు. భారత దేశంలో నెలకొన్న పరిస్థితుల రీత్యా దేశవ్యాప్త సమ్మెను వాయిదా వేసిందనీ,జూలై 9న చేపట్టాలని అన్ని కార్మిక సంఘాలు నిర్ణయించడం జరిగిందని వెల్లడించారు. ఈ విషయాన్ని కార్మిక కుటుంబాలు గమనించాలని కోరారు.

# ప్రతిఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*గార్ల, మే16 ప్రభాతవార్త:*

డెంగ్యూ దోమల నివారణకు ప్రతిఒక్కరు తమ ఇంటి పరిసరాలలో నీరుచేరకుండా చూసుకుంటు ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీని చేపట్టారు. ఈసందర్భంగా ఆయన ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతు డెంగ్యూ చికిత్స కంటే డెంగ్యూ దోమలు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించడమే ఉత్తమమన్నారు. వైద్యసిబ్బంది ఆద్వర్యంలో ప్రతిశుక్రవారం ఫ్రైడేడ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తు గ్రామాలలో ఇంటి పరిసరాలలో నీరునిలువలేకుండా చూడాలని,



తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలన్నారు. రానున్నది వర్షాకాలం కావున ఇంటి పరిసరాలలోని కూలర్లు, నీటికుళాయిలు, పాతడబ్బాలు, పాతటైర్లు, కొబ్బరిబొండాలు, కొబ్బరి చిప్పలు,లో నీటి నిలువలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమతెరలు వాడాలని, మురుగు నీటి గుంటలలో దోమలు వ్యాప్తి చెందకుండా అయిల్ బాల్స్ వేయాలని, మురుగు నీరు చేరకుండా జాగ్రత్తలు వహించాలని, పగటిపూట కుట్టే దోమలపట్ల ప్రత్యేక జాగ్రత్తలు వహించాలని, డెంగ్యూ చికిత్స కంటే రాకుండా నివారణకు జాగ్రత్తలు పాటించడమే మేలు అని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు కె. ప్రసాద్, బి.రాజు, ముల్కనూరు వైద్యాధికారి డాక్టర్ శివకుమార్, శ్రీహరి, ఇస్మాయిల్‌బేగ్, విజయలక్ష్మీ, జ్యోతి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్స్, తదితరులున్నారు.

## మహబూబాబాద్ వార్త

## టిడిప పట్టణ అద్యక్షులుకు సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

*మహబూబాబాద్ బ్యూరో, మే16 ప్రభాతవార్త:*

అనారోగ్యానికి గురై మెరుగైన చికిత్స పొంది కోలుకున్న మహబూబాబాద్ పట్టణ టిడిపి అద్యక్షులు బొమ్మ వెంకటేశ్వర్లుకు శుక్రవారం టిడిపి కార్యాలయంలో నాయకులతో కలిసి టిడిపి పార్లమెంటు కన్వీనర్ కొండపల్లి రామచందర్ అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు టిడిపి పట్టణ అద్యక్షులు బొమ్మ వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో మెరుగైన వైద్యఅందించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబును సెక్రటేరియట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం కోరగా వెంటనే సానుకూలంగా స్పందించి సిఎంఆర్ఎఫ్ నుండి 5లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈచెక్కును బాదితుడికి అందజేయడం జరిగింది. అందుకు బాదితుడు బొమ్మ వెంకటేశ్వర్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజికార్యదర్శి సుతారపు వెంకటనారాయణ, మాజి పార్టమెంట్ అధికార ప్రతినిధి ప్రేమ్‌చంద్‌వ్యాస్, టిడిపి మాజీ పార్టమెంటు ఉపాద్యక్షులు పిట్టల రాము, తదితరులున్నారు.



## అన్నివర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌ప్రభుత్వ ప్రజాపాలనతోనే సాధ్యం

*గార్ల, మే16 ప్రభాతవార్త:*



రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి, రాష్ట్ర పురోభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనతోనే సాధ్యమని సంస్థాగత నిర్మాణ రాష్ట్రపరిశీలకులు పోట్ల నాగేశ్వరరావు, రవళిరెడ్డి, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య,లు అన్నారు. సంస్థాగత నిర్మాణం దృష్ట్యా ధరఖాస్తుల స్వీకరణ స్థానిక కృష్ణతార ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం నిర్వహించిన ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో గత పందేండ్లలో బిఆర్ఎస్ నియంత, నిరంకుశ పాలనతో ప్రజలు విసికివేశాగినారని, అందుకు కాంగ్రెస్ పార్టితోనే రాష్ట్రం పురోభివృద్ధి అన్నిరంగాల్లో సాధిస్తుందని కాంగ్రెస్‌పార్టికి ప్రజలు అధికారినికి పట్టంకట్టారని అన్నారు. అందుకు ప్రజల ఆశలను వమ్ముచేయకుండా ఎన్నికలలో ఇచ్చిన హమీలను దశలవారిగా అమలు చేస్తు రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రవేశపెడుతు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకొని రాష్ట్రఅభివృద్ధిలో భాగస్వాములై ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మాజి సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, మండల కాంగ్రెస్‌పార్టి అద్యక్షులు ధనియాకుల రామారావు, జిల్లా, మండల నాయకులు అజ్మీర శంకర్‌నాయక్, గుండా వెంకటరెడ్డి, ఎంఏ జలీల్, మండా రాముగౌడ్, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, గుగులోత్ శ్రీను, యువజన నాయకులు, తదితరులున్నారు.

## బయ్యారంలో విద్యుత్ షాక్ తో మూడు పాడి గేదెల మృతి

*బయ్యారం,ప్రభాత వార్త, మే 16.*



బయ్యారం మండల కేంద్రంలో విద్యుత్ వైర్లు తెగిపడి మూడు పాడి గేదెలు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గురువారం అర్ధరాత్రి ఈదురు గాలులు విరుచుకుపడడంతో పంట పొలల్లో విద్యుత్ తీగలు నేలపై పడిపోవడంతో పాండవుల లింగయ్య కు చెందిన మూడు పాడి గేదెలు కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృత్యువాతపడ్డాయి. ఈ ఘటనపై బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మృతి చెందిన గేదెల విలువ సుమారు రెండు లక్షల రూపాయలకు పైగా ఉంటుందని రైతు లింగయ్య తెలిపారు,పడి గేదెలే జీవనధారంగా బ్రతుకుతున్న మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

## అమరుల త్యాగాలు వృధా కానివ్వం!

### హౌసింగ్ బోర్డ్ రెహమాన్ మసీద్ అధ్యక్షులు సయ్యద్

*మరిపెడ ప్రభాతవార్త*



సర్వర్ పాకిస్తాన్ ఉగ్రవాదుల చేతిలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను వృధా కానివ్వమని హౌసింగ్ బోర్డ్ రేమాన్ మసీద్ అధ్యక్షులు సయ్యద్ సర్వర్ అన్నారు. శుక్రవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ రెహమాన్ మసీద్ అధ్యక్షులు వారి ఆధ్వర్యంలో నవాజ్ అనంతరం వీర మరణం పొందిన జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ! పాకిస్తాన్ పై తన ప్రాణాలను పణంగా పెట్టి సైనికులు పోరాటం చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. దేశ రక్షణలో యువతి, యువకులు ముందుండాలని వారు కోరారు. మోలానా సాజిద్ సాబ్ ,యాకూబ్ పాషా,జహంగీర్ సాబ్, అప్సర్ సాబ్, సయ్యద్ లతీఫ్,జాకీర్ హుస్సేన్, ఫైజ్ ఖాన్, అవేస్,భాషిత్ ఖాన్, మటన్ సలీం, అమీర్ బాబా, ఉన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో

# అధికారపార్టీ నాయకుల జోక్యాన్ని నివారించాలి

### సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య

*బయ్యారం, ప్రభాత వార్త, మే 16.*

పదేళ్ళ బిఆర్ఎస్ పాలన అవినీతి అక్రమాలతో సాగిందని,తాము అధికారంలోకి వస్తే పారదర్శకమైన ప్రజాపాలన అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి గత ప్రభుత్వాలను తలదన్నే విధంగా ఏక పక్షంగా వ్యవహరిస్తున్నదని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు.. పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ స్వంత పథకంగా మార్చివేసిందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను వేసి ఎలాంటి ప్రమాణాలు, పద్ధతులు పాటించకుండా ఇష్టారాజ్యంగా ఇండ్ల కేటాయింపులు చేస్తున్నారని, సమగ్ర ఇటింటి కుటుంబ సర్వే చేసి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారి పేర్లను పంచాయతీ గ్రామ సభలలో చదివి ఆ లిస్టులను ఆన్లైన్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సర్వే ప్రకారం నిరు పేదలైన వారికి ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించకుండా గుట్టు చప్పుడు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పేర్లు రాయించుకొని ఎమ్మెల్యే, ఇన్ చార్జ్ మంత్రుల సిఫారసులతో లిస్టు ఫైనల్



చేస్తున్నారని విమర్శించారు. న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శుక్రవారం బయ్యారం మండల కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఎమ్మార్వో,ఎంపీడీవో కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ఇప్పటికే నియోజక వర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారుల లిస్టు ఫైనల్ అయిందని, 2వ, 3వ దశ లిస్టులు కూడా ఫైనల్ అవుతున్నాయని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించాడని, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భారీగా అవినీతి, పక్షపాతం చోటు చేసుకొంటున్నాయని అన్నారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లను ఎమ్మెల్యేల ద్వారా కేటాయింపులు చేయటంపై పెద్ద ఎత్తున విమర్శలు, వ్యతిరేక రావటం, కోర్టులు కూడా జోక్యం చేసుకోవటంతో వెనక్కి తగ్గి లాటరీ పద్దతిలో ఇండ్లను ఎంపిక చేసే విధంగాజీవో నెంబర్ 12ను తీసుకొచ్చిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఆ పద్దతిని కూడా పాటించకుండా ఇష్టానుసారంగా,ఏకపక్షంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు జరుపుతున్నారని ఆరోపించారు.పార్టీ జిల్లా నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రజాప్రతినిధుల, అధికార పార్టీ నేతల జోక్యాన్ని నివారించాలని, రేవంత రెడ్డి ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రాతిపదికగా నిరుపేదలకు ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభల ఆమోదం తో కేటాయించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రద్దు చేసి ఇండ్ల ఎంపిక బాధ్యతను అధికారులకు అప్పగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాదంశెట్టి నాగేశ్వరరావు,తుడుం వీరభద్రం,నేతకాని రాకేశ్,రామగిరి బిక్షం,ఏపూరి వీరభద్రం,యాకన్న,తోకల వెంకన్న,పూనెం బిక్షం,చింతా వెంకన్న,రామచంద్రుల మురళీ,గుండెబోయిన లింగమల్లు,మెంగు భగవాన్,కొదుమూరి నాగేశ్వరరావు,తేజావత్ శోభన్,భూక్యా రాము,మేకపోతుల నాగేశ్వరరావు,పాయం సమ్మయ్య,గంగారపు బిక్షం,బొల్లం సోమక్క,గండెల పూనేశ్,యాకూబ్ పాష,మేరుగుమల్ల శంకర్,చల్లా క్రిష్ణ,బానోత్ హోళీ,అవిరె నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలి

నర్సింహులపేట.,మే 15,(ప్రభాత వార్త.



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు పక్రియను వేగవంతం చేయాలని మండల సిపిఎం పార్టీ నాయకులు ఎనగండ్ల సోమిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస వసతులు కల్పించడంలో కొనుగోలు నిర్వాహకులు పూర్తిగా వైఫల్యం చెందారని రైతులు దాన్యం పోసుకొని నెలరోజులు కావస్తున్నప్పటికీ నేటి వరకు కూడా కాంటాలు నిర్వహించకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని గురువారం రాత్రి కురిసిన అకాల వర్షంతో రైతులు వరికుప్పలు తడిసి ముద్దయని ఇప్పటికైనా ఎలాంటి ఇబ్బందులు ఎత్తకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రాము వెంకన్న వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పుల కాంగ్రెస్ రాజకీయంలో వర్గపోరు..!

**- ముఖ్యనేతలకు తలనొప్పిగా మారిన వర్గపోరు..!!**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా చీలిపోతున్నట్లు కనిపిస్తుంది. జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రం లోని ఓ వేడుకల మందిరంలో ఇటీవల పార్టీ సన్నాహక సమావేశంలో ముఖ్య నాయకులు వర్గాలుగా చీలిపోయి కాసేపు గందరగోళం సృష్టించారు. కుర్చీలతో ఘర్షణకు పాల్పడేలా ప్రేరేపించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దారు. ఇద్దరు కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. అటు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి కి పలువురు నేతలు వ్యతిరేకంగా వర్గాలను సృష్టించుకుంటున్నారు. గతంలో పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేసి శ్రీరామ్‌కు పార్టీ పగ్గాలు అప్పగించారు. అప్పట్లో ఈ అంశం పెద్ద దుమారమే చెలరేగింది. పంచాయతీ ఏకంగా గాంధీ భవన్ వరకు వెళ్లింది. అతన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అయినా ఆయన మాత్రం మరల పార్టీలోని కొనసాగుతున్నారు. ఆయనతోపాటు ఈ మధ్యన మరికొందరు వర్గాలుగా చీలిపోయి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ అంశాలు సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొడుతున్నాయి. అటు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఏకంగా మీడియాకు ఓ ఆడియో రిలీజ్ చేయడం చర్చనీయాంశంగా మారింది.

## కారు.. బైకు ఢీ.. ఒకరు మృతి

రఘునాథపల్లి, మే 16 (ప్రభాతవార్త :

హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై రఘునాథపల్లి మండలం నిడిగొండ సమీపంలో శుక్రవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు బైక్ ఢీకొన్న ఘటనలో ఒకరు దుర్మరణం చెందారు. యాదాద్రి జిల్లాకు చెందిన వ్యక్తి హన్మకొండకు వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో నిడిగొండ పెట్రోల్ పంపు సమీపంలో వరంగల్ నుంచి వస్తున్న కారు వేగంగా బైక్‌ను ఢీకొంది. ఈఘటనలో బైక్ పై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. కాగా, మృతుడికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.





## వర్షపు చల్లదనంతో ఉల్లాసభరితంగా పల్లె ప్రదేశాలు

**ఆటలతో మిన్నుమరుస్తున్న యువత**

ఇనుగుర్తి ప్రభాతవార్త మే 16



ఇటీవల వర్షాలు కురవడం వల్ల పల్లెప్రాంతాల్లో ఒక్కసారిగా వాతావరణం ఎంతో చల్లగా, అనుకూలంగా మారింది నిన్నటి వరకు మండుటెండ వల్ల ఇంట్లో నుంచే బయటకు రావాలంటేనే భయపడిన యువకులు ఇప్పుడు స్వేచ్ఛగా బయటకి వచ్చి ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తున్నారు మండలంలోని పెద్దతండ గ్రామపంచాయతీ పరిధిలోని యువకులు క్రికెట్ ఆటకై మైదానాన్ని తయారు చేస్తూ పల్లెలు ఆటలతో నవ్వులతో సందడిగా మారాయి. చిన్నారులు వీధుల్లో పరుగు పరుగున ఆడి, పెద్దలు చెట్ల నీడల్లో చర్చలు సాగిస్తూ సేదతీరుతున్నారు వర్షం కురిసిన తర్వాత భూమికి తేటపలుకులు వచ్చి, గాలి కూడా తేమగా మారడంతో ప్రజలు హర్షాతిరేకంగా స్పందిస్తున్నారు. ఈ మారిన వాతావరణం ప్రజల మనసుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ, ఆటలతో ఆనందాన్ని పంచుకుంటూ పల్లె యువత ఉల్లాసంగా గడిపేస్తోంది.

## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**

నర్సింహులపేట... ప్రభాత వార్త



ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ గంగా మాత ఉత్సవాల సందర్భంగా గంగమ్మ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ యాదవ కులస్తు ఆధ్వర్యంలో గంగాదేవి ఉత్సవాలను ఐక్యమత్యంతో ఘనంగా నిర్వహించడం పట్ల వారిని అభినందించారు ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని మండలంలోని అన్ని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ సతీష్ గౌడ్ తోట సురేష్ లింగారెడ్డి యాకయ్య శ్రీనివాస్ మెహబూబ్ ఖాన్ కే రామకృష్ణ యాదగిరి సోమిరెడ్డి కులస్తులు ఉపేందర్ అవిలయ్య రమేష్ వీరన్న ముఖేష్ ఉపేందర్ భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి సామాజిక తనిఖీ మండలస్థాయి సమావేశం

**-బినామీలతో బిల్లులు ఎత్తుకున్నారని ఆరోపణలు**

చిన్నగూడూరు,మే16,(ప్రభాతవార్త:

మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదన్‌రాజు ఆధ్వర్యంలో ఉపాధిహామి సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధిహామి పథకంలో గ్రామీణస్థాయిలో ఆడిట్ అధికారులు చేసిన సర్వేను అధికారులు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధిహామి పథకంలో జరిగిన పొరపాట్లను వివరించగా పని జరిగిన ప్రదేశంలో పని వివరాలను చూపించే బోర్డులను ఏర్పాటు చేయలేదని, పనికి వెళ్లకుండానే మాస్టర్‌లో హాజరువేసి డబ్బులు ఎత్తుకున్నారని, అధికారుల సంతకాలు లేకుండానే మాస్టర్ బిల్స్ చేశారని అన్నారు. ఒకరి పేరు మీదుగా మరొకరు బినామిగా పనికి వెళ్తున్నారని ఆరోపణలు వచ్చాయి. మండల వ్యాప్తంగా 1లక్ష49వేల780రూపాయల అవినీతి జరిగిందని జిల్లా అధికారి రికవరికి ఆదేశించారు. సామాజిక తనిఖీని తూతూ మంత్రంగా నిర్వహించారని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రామారావు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ ఆఫీసర్లు, ఆడిట్ అధికారులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పిడుగు పాటుకు పాడి గేదె మృతి

నెల్లికుదురు,మే 15,(ప్రభాతవార్త



మండలంలోని మునిగలవీడు గ్రామంలో జయరాం తండాకు చెందిన రైతు గుగులోత్ బాలు ఎర్ర జైత్య కు చెందిన పాడి గేదె.. ఉరుములు, మెరుపులతో పాటు పిడుగుపాటుకు మృతి చెందడం వలన ఆ కుటుంబం దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. గేదె మృతితో రూ. 80000 రూపాయల నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపాడు. కావున అధికారులు మరియు ప్రభుత్వం వెంటనే ఆ కుంటుంబని ఆదుకోవాలని కాంగ్రెస్ యువ నాయకుడు రాజు యాదవ్ కోరారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం

నెల్లికుదురు,మే 15, ప్రభాత వార్త



వ్యవసాయ సీజన్ ముందస్తుగా రైతాంగానికి అన్ని రకాల విత్తనాలు ఎరువులు పురుగుమందులని కోరుతూ తహసీల్దార్ కోడిచింతల రాజుకు శుక్రవారం వారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాద్ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న మాట్లాడుతూ.... ముందస్తుగా వ్యవసాయ సీజన్ స్టార్ట్ అవుతున్న సందర్భంలో ఎస్సీ ఎస్టీలకు విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని బ్యాంకు రుణాలు రైతాంగానికి సాకాలంలో ఇవ్వాలని దేశానికి వెన్నెముక అని గొప్పలు చెప్పే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఈరోజు తప్పుకుంటున్నారు సబ్సిడీ ద్వారా రైతాంగానికి వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ ద్వారా అందజేయాలని అదేవిధంగా నకిలీ విత్తనాలు సరఫరా చేసినటువంటి వ్యాపారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని వ్యాపారి లైసెన్సు రద్దు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్.. చేస్తుంది అ ఖిల భారత రైతు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం తొర్రూరు డివిజన్ అధ్యక్షులు ఆశోద యాకూబు గుగులోతు వెంకన్న హనుమ సురేష్ రాజమ్మ వెంకటలక్ష్మి శ్రీను మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

## విద్యుత్ షాక్ తో మృతిచెందిన కుటుంబానికి ఎక్స్రేషియా అందజేత

ఇనుగుర్తి ప్రభాతవార్త మే 16



మండల కేంద్రంలో కురిసిన భారీ వర్షానికి ప్రమాదవశాత్తు ఇంట్లో కరెంట్ షాక్ తో మృతి చెందిన కొండా యాదమ్మ కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం నుంచి మంజూరు కాగా ఆ చెక్కును కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,విద్యుత్ శాఖ వారు శ్యామ్,సురేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు

# కోతులు లేని గూడూరు చేయడమే లక్ష్యం

## కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కొమ్మాలునాయక్

## అభినందించిన తహసిల్దార్, ఎంపిడిఓ

*గూడూరు, మే 16, ప్రభాతవార్త*

కోతుల కారణంగా నానా ఇబ్బందులు పడుతున్న పట్టణవాసులు, రైతులను వాటి భాధ నుండి విముక్తి చేయడమే లక్ష్యంగా తాను పని చేస్తున్నానని, చివరి కోతి వరకు పట్టించి కోతులు లేని గూడూరును చేయడమే తన ధ్యేయమని కాంగ్రెస్‌పార్టీ జిల్లా కార్యదర్శి, స్థానిక మాజీ వార్డు సభ్యుడు వాంకుడోతు కొమ్మాలునాయక్ అన్నారు. గూడూరులో ఇటు ఇళ్లల్లో, అటు శివారులోని పంట పొలాల్లో నానా భీభత్సం సృష్టిస్తూ జనాలను హడలెత్తించిన కోతులను తరిమి కొట్టే ప్రయత్నంలో ఆరు మాసాల క్రితం కొమ్మాలునాయక్ తన స్వంత ఖర్చులతో రంగంలోకి దిగారు. కోతులు పట్టేవారిని పిలిపించి అప్పట్లోనే సుమారు 2200 కోతులను పట్టించాడు. కోతులు పట్టేవారి బారి నుండి తప్పించుకున్న కొన్ని కోతులు ఇంకా మిగిలిపోగా రెండు రోజులుగా వాటిని కూడా పట్టించే పనిని చేపట్టారు. రెండు రోజుల్లో సుమారు 70 కోతులు పట్టించినట్లు తెలిపిన కొమ్మాలు తన పరిశ్రమను విలేకరులకు వివరించారు. ఈమేరకు స్థానిక తహసిల్దార్ చంద్రరాజేశ్వర్‌రావు, ఎంపిడిఓ వీరస్వామిల సమక్షంలో శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. తన సామాజిక కార్యక్రమాలలో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాలతో పాటు పంట క్షేత్రాలను కూడా సందర్శించిన సమయంలో ప్రతి ఒక్కరు తాము ఎదుర్కొంటున్న కోతుల బాధను వివరిస్తూ వాటి నుండి తమకు విముక్తి కలిగించాలని కోరే వారని, తన వెంట ఉండే పార్టీ నాయకులు, మిత్రులు కూడా తనను ఈ దిశగా ప్రోత్సహించిన క్రమంలో ఆ భాధ్యతను స్వచ్ఛందంగా భుజాన వేసుకొని తొలిదశలో రూ.15 లక్షలు ఖర్చు పెట్టి 2200 కోతులు పట్టించానని తెలిపారు. వాటిని క్షేమంగా సుదూర ప్రాంతంలో దట్టమైన అడవుల్లో వదిలిపెట్టించడం జరిగిందని తెలిపారు. అయితే ఆ సమయంలో కొన్ని కోతులు తప్పించుకొని అక్కడక్కడ మిగిలిపోయాయని, కొంత సమయం ఇచ్చి వాటిని కూడా పట్టించే లక్ష్యంతో ఆరు మాసాలు ఆగామని తెలిపారు. మళ్లీ రెండు రోజుల క్రితం కోతులు పట్టే వారిని పిలిపించి బోన్లు ఏర్పాటు చేసి సుమారు డెబ్బయ్ కోతులు పట్టించడం జరిగిందని అన్నారు. కోతుల బెడదకు దూరం కావడంతో ఇప్పుడు పట్టణవాసులు ఆనందగా ఉన్నారని, ప్రధానంగా మహిళా సోదరీమణులు ఎక్కడ కనిపించినా తన పట్ల కృతజ్ఞతాభావాన్ని ప్రకటిస్తున్నారని అన్నారు. ఏ ఇంట్లో చూసినా ఇప్పుడు కూరగాయల మొక్కలు, పండ్ల చెట్లు పూత, కాతతో కళకళలాడుతున్నాయని, లక్షలు ఖర్చయినా బాధ లేదని ఇది తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తున్నదని అన్నారు. ప్రతి చివరి కోతిని పట్టించేంతవరకు తన ఈ ప్రయాణం కొనసాగుతుందని, కోతులు లేకుండా పట్టణవాసులు ప్రశాంతంగా రోజులు గడిపేలా చేస్తానని అన్నారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే మురళీనాయక్ సహకారంతో

పట్టణంలోని గూడూరు, గొల్లగూడెం, చంద్రుగూడెం ప్రాంతాలవారికి భవిశ్యత్తులో తాగునీటి సమస్య తలెత్తకుండా పైపులైన్ల పునరుద్ధరణ చేపట్టడం జరిగిందన్నారు. గతంలో ఉపయోగించి వదిలేసిన బొమ్మాయికుంట పైపులైన్ పునరుద్ధరణ ద్వారా మంచినీటి సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్, ఎంపిడిఓ మాట్లాడుతూ పట్టణవాసులను కోతుల బెడద నుండి కాపాడేందుకు కొమ్మాలునాయక్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు చంటి స్వామి, ఎండి రసూల్, నాగరాజు, సురేందర్, రమేష్, ఉప్పలయ్య, యాదగిరి, గంగయ్య పాల్గొన్నారు.






## ప్రజలందరినీ చల్లంగా చూడాలి

### - చౌడలమ్మ కల్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

*కొనరావుపేట, ప్రభాతవార్త.*

వేములవాడ నియోజక వర్గంలోని ప్రజలందరినీ చల్లంగా చూడాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేడుకున్నారు. కొనరావుపేట మండలం నిమ్మపల్లి గొల్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ



చౌడలమ్మ కల్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహిoచారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ ప్రభాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ ఫాషా, మార్కెట్ డైరెక్టర్లు బాశెట్టి నాగరజు, అజీం పాషా, వాలియా నాయక్, నాయకులు చేపూరి గంగాధర్, పెంతల శ్రీనివాస్, మానక సత్యం, నాగండ్ల భూమేష్, బండెల సదానందం, దర్ర రవి, యాదవ సంఘం నాయకులు తదితరులున్నారు.

## విత్తన, ఎరువుల ఢీలర్లతో వ్యవసాయ శాఖ సమావేశం

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

శుక్రవారం రోజున వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదిక చిగురుమామిడి నందు మండలం లో ఉన్న విత్తన, పురుగు మందులు, ఎరువుల డీలర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ శ్రీధర్ ఏడి ఏ, మానకొండూర్ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వాన కాలమునకు సంబంధించి నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు, గడ్డి మందులు, రసాయనిక ఎరువులైనటువంటి యూరియా, డి ఏ పి, కాంప్లెక్స్ ఎరువులను సరిపడా స్టాక్స్ రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే మండల వ్యవసాయ అధికారి రాజుల నాయుడు మాట్లాడుతు అన్ని సరుకులకు సంబంధించి కంపెనీ నుంచి బిల్లులు, ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ నందు పొందుపరచాలన్నారు. రైతులకు నాణ్యమైన పురుగుమందులు, గడ్డి మందులు అవసరం మేరకే జాగ్రత్తగా విక్రయించాలని హెచ్చరించారు. రైతులకు విధిగా కొనుగోలు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. అంతే కాకుండా కాలం చెల్లిన ఎరువులను, పురుగు మందులను విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని, అలాగే రైతులు కచ్చితంగా లైసెన్స్ కల్గిన డీలర్స్ వద్ద మాత్రమే కొనుగోలు చేయాలి, తప్పనిసరిగా బిల్లు తీసుకొని పంట కాలం పూర్తి అయ్యే వరకు భద్రపరచుకోవాలన్నారు. విత్తన రకాలను తీసుకునేటప్పుడు తప్పనిసరిగా కంపెనీ తో ముందుగా అగ్రిమెంట్ చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.



## సరస్వతి పుష్కరాలలో మై నేషన్ ప్రిజన్స్ స్టాల్" ప్రారంభోత్సవం -

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా, కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతి పుష్కరాల సందర్భంలో "మై నేషన్ ప్రిజన్స్ స్టాల్" ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, వరంగల్ రేంజ్ డీఐజీ ఆఫ్ ప్రిజన్స్ ఎం. సంపత్ , వరంగల్ కేంద్ర కారాగార అధికారి శ్రీ టి. కలాసాగర్ గారు పాల్గొన్నారు. ఈ స్టాల్లో ఖైదీలు తయారు చేసిన పర్యావరణహిత ఉత్పత్తులను ప్రదర్శించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం నుండి సేకరించిన పుష్పాలను వినియోగించి తయారు చేసిన అగరబత్తులు "వేస్ట్ టు వెల్త్" అనే తెలంగాణ కారాగార శాఖ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చేతితో తయారు చేసిన సబ్బులు, నేసిన వస్త్రాలు, దుర్రీలు వంటి ఉత్పత్తులు ఖైదీలకు అందిస్తున్న ఉద్యోగపరమైన శిక్షణను ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఉత్పత్తుల నాణ్యత మరియు సామాజిక స్ఫూర్తి ప్రజలందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమానంతరం, మంత్రులు , అధికారులు పుష్కరాల పూజా కార్యక్రమాలలో పాల్గొని ఆధ్యాత్మికతకు ప్రాధాన్యతను వెల్లడించారు. కారాగార శాఖ "మై నేషన్" మరియు "వేస్ట్ టు వెల్త్" వంటి కార్యక్రమాల ద్వారా సంస్కరణ, పర్యావరణ శ్రేయస్సు మరియు నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహిస్తూ, ఖైదీల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడంలో ముందుంటోంది.



## ప్రజలందరినీ చల్లంగా చూడాలి

### - చౌడలమ్మ కల్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

*కొనరావుపేట, ప్రభాతవార్త.*

వేములవాడ నియోజక వర్గంలోని ప్రజలందరినీ చల్లంగా చూడాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేడుకున్నారు.



కొనరావుపేట మండలం నిమ్మపల్లి గొల్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ చౌడలమ్మ కల్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ ప్రభాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ ఫాషా, మార్కెట్ డైరెక్టర్లు బాశెట్టి నాగరజు, అజీం పాషా, వాలియా నాయక్, నాయకులు చేపూరి గంగాధర్, పెంతల శ్రీనివాస్, మానక సత్యం, నాగండ్ల భూమేష్, బండెల సదానందం, దర్ర రవి, యాదవ సంఘం నాయకులు తదితరులున్నారు.

## పట్టణంకు స్వాగత తోరణం

**- పట్టణ సుందరీకరణ పనుల పర్యవేక్షణ**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, మే 16 ప్రభాతవార్త :*



పట్టణ కేంద్రంలోని హన్మకొండ బైపాస్ రోడ్డు నందు స్వాగత తోరణం ఏర్పాటు పనులను, అలాగే హైదరాబాదు రోడ్డు, పెంబర్తి బైపాస్ లో జంక్షన్ అభివృద్ధి పనులను, అదే విధంగా బతుకమ్మ కుంట సుందరీకరణ పనులను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శుక్రవారం సందర్శించి, పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా ఆయా పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించి, సంబంధిత వివరాలపై ఆరా తీసి మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పనులను మరింత వేగవంతం చేయాలని, నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏఈ మహిపాల్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగనివ్వద్దు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా**

**కలెక్టర్ రాహుల్ శర్మ**

**రెండవ రోజు సరస్వతి పుష్కరాల**

**ఏర్పాట్లను పరిశీలించిన**

**జిల్లా కలెక్టర్..**

**కాలినడకన తిరుగుతూ భక్తులతో**

**సౌకర్యాల ఏర్పాట్ల పై ఆరా**

**భక్తులకు ఇబ్బందులు కలగనివ్వద్దు**

**అని అధికారులకు సూచించిన**

**జిల్లా కలెక్టర్**

*కాళేశ్వరం, మే 16, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్టాళ్లు, టెంట్ సిటీ, సరస్వతి ఘాట్ వద్ద భక్తులను పుష్కర ఏర్పాట్లు, సౌకర్యాలు, మరుగుదొడ్లు, షవర్స్, ఘాట్స్, చలి వేంద్రంలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాళ్ల జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఖైదీలు తయారు చేసిన హ్యాండ్ మేడ్ వస్తువుల స్టాల్ జైళ్ల శాఖ డిఐజి సౌమ్య మిశ్రాతో కలిసి ప్రారంభించారు. వివిధ స్టాళ్ల పరిశీలించి వ్యాపారాలు గురించి అడిగి తెలుసుకున్నారు. చలి వేంద్రాలలో మంచినీటి సరఫరాను పరిశీలించారు. త్రివేణి సంగమం వద్ద భక్తులకు మంచినీటి సరఫరాకు చలి వేంద్రం ఏర్పాటు చేయాలని తక్షణమే వాకిటాఖీ ద్వారా ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ ని ఆదేశించారు. భక్తులతో మంచినీరు అందుతున్నదా? మరుగుదొడ్లు, స్నానాల షవర్స్ ఎలా ఉన్నాయంటూ భక్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల అభిప్రాయాలను తెలుసుకొని అధికారులకు తగిన సూచనలు చేశారు. త్రివేణి సంగమంలో భక్తులు స్నానాలకు వెళ్ళడానికి వెళ్ళు మార్గంలో పిండ ప్రదానం కార్య క్రమాలు నిర్వహిస్తున్నారని దాని వల్ల భక్తులు వెళ్ళడానికి ఇబ్బం దులు పడుతున్నారని భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మార్గంలో ఎలాంటి పిండ ప్రదానం కార్యక్రమాలు నిర్వహిం చొద్దని సూచించారు. పిండ ప్రదానం కార్యక్రమాలు నిర్వాహ ణకు కేటాయించిన ప్రాంతంలో మాత్రమే పిండ ప్రదానాలు నిర్వహిం చాలని సూచించారు. వ్యర్థాలు గ్రామ పంచాయతి ఏర్పాటు చేసిన డస్ట్ బిన్స్ లో వేయాలని, త్రివేణి సంగమంలో వేయొద్దని, భక్తులు నది పవిత్రను కాపాడాలని సూచించారు. అనతరం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన సెల్ఫీ స్టాల్ లో భక్తులతో ఫోటో దిగారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, డిఆర్డిఓ నరేష్, డిటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## వెస్ట్‌జోన్ పరిధి పోలీస్‌స్టేషన్లను సందర్శించిన సీపీ సన్‌ప్రీత్‌సింగ్

**- సమావేశ ప్రాంగణం**

**ప్రారంభించిన సీపీ**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ వెస్ట్‌జోన్ పరిధిలోని చిల్పూర్, తరిగొప్పుల, నర్మెట్ట, జనగామ పోలీస్ స్టేషన్లతో పాటు వెస్ట్‌జోన్ డిసిపి కార్యాలయమును వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా వెస్ట్‌జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను పోలీస్ కమిషనర్





సందర్శించి ముందుగా పోలీస్‌స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్‌పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకోవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి, స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్‌ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితిగతులను సంబంధిత సెక్టార్ ఎస్‌ఐని అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతీస్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాలు కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలన్నారు. అలాగే ట్రై సిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తుపదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని, నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకోసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని సీపీ సన్‌ప్రీత్‌సింగ్ స్టేషన్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏఎస్‌పీ చైతన్య నితిన్, ఏసీపీ భీం శర్మ, నర్సయ్య, ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్టాళ్లను పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు

*కాళేశ్వరం, మే 16, ప్రభాతవార్త*

సరస్వతి పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబుసరస్వతి పుష్కరాల నేపథ్యంలో పుష్కర ఘాట్ల వద్ద భక్తులకు అందుబాటులో ఉండే సదుపాయాలను, సేవలను సమీక్షి ంచేందుకు మంత్రి శ్రీధర్ బాబు విస్తృతంగా పర్యటించారు. ఘాట్ల వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లు, భక్తులకు సరఫరా చేసే తాగునీరు, ఆరోగ్య సదుపాయాలు, భద్రత ఏర్పాట్లను సమీక్షి ంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. రోజు రోజుకు భక్తుల రద్దీ పెరుగుతుందని అధికారు లు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. స్వచ్ఛత, ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, శాసన సభ్యులు మక్కన్ సింగ్, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, డిఆర్డీఓ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో ఘనంగా డెంగ్యూ జాతీయ దినోత్సవం

**జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన**

**డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాలరావు**

*ములుగు, మే 16, ప్రభాతవార్త :*



జాతీయ డెంగ్యూ దినోత్స వం సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంత రం మాట్లాడుతూ, దోమల నివారణ సామాజిక బాధ్యతగా ప్రజలందరూ భావించినప్పుడే, డెంగ్యూ వ్యాధిని అరికట్టవచ్చునని తెలిపారు. ప్రజలలో అవగాహనను పెంపొందించి దోమల నివారణకు ముందస్తు చర్యలకు ప్రజలను చైతన్యపరచడమే ఈ ర్యాలీ ఉద్దేశమని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది గ్రామాలలోని పంచాయతీ కార్యదర్శులను సమన్వయ పరుచుకుని గ్రామాలలో పారిశుద్ధ్యము, దో మల లార్వా నివారణ చర్యలైన ఆంటీ లార్వా స్ప్రేలు, నీటినిలువలపై ఆయిల్ బాలు వేయడము ఫాగింగ్ లాంటి చర్యలు చేపట్టాలని సిబ్బందికి తెలిపారు. పర్యవేక్షణ ,పరిసరాల పరిశుభ్రత ,నీటినిలువలపై మూతలు పెట్టాలని దీని ద్వారా దోమలు పుట్టకుండా ఉంటాయని వివరించారు. దోమతెరలు వాడాలని , మస్కిటో కాయిల్స్ ను ఉపయోగించాలని వోడమాస్ క్రీమ్ లను రాసుకోవాలని, సాయంత్రము 5 గంటల నుండే ఇంటి తలుపులు, కిటికీలు మూసివేయాలని పూర్తిగా శరీరాన్ని కప్పి ఉంచే వస్త్రాలను ధరించాలని, దీని ద్వారా దోమలు కుట్టకుండా ఉంటాయని వివరించారు. డెంగ్యూ వ్యాధి టైగర్ మస్కిటో కుట్టినప్పుడు దానిలోని వైరస్ మానవుల శరీరం లోకి ప్రవేశించి రెండు నుండి ఏడు రోజులలో అధిక జ్వరము వస్తుందని, శరీరంపై రాషెస్ ఏర్పడతాయని జాయింట్స్ పెయింట్స్ మరియు కండరాల నొప్పులు ఎక్కువగా ఉంటాయని దీనికి సింటమాటిక్ చికిత్స మాత్రమే ఉంటుందని సిబ్బందికి వివరించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులను ముందస్తు ప్రణాళికలను తయారు చేసుకోవాలని ఆదేశించమని వివరించారు ఈ కార్యక్రమంలో డెమో సంపత్ ఏ ఎం ఓ దుర్గారావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సంపద రావు శకుంతల, సబ్ యూనిట్ ఆఫీసర్స్ వెంకట్ రెడ్డి భూపాల్ రెడ్డి నరసింహారావు సాంబయ్య మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు హెల్త్ ఎడ్యుకేషన్ అరుణ సూపర్వైజర్ దేవేందర్ ల్యాబ్ టెక్నీషియన్లు ,ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.